నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం నవంబర్ 21, 2024 www.navatelangana.com

హన్యానాయక్‌కు అవార్డు ప్రదానం



నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్

10వ బ్యాంకాగ్ ఫిలిం ఫెస్టివల్ 2024లో భాగంగా అంతర్జాతీయ గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ గుడ్‌విల్ అవార్డును బుధవారం మిర్యాలగూడలోని ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సమాజ సేవకుడు ధీరావత్ హన్యానాయక్‌అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ అవార్డును అందించడం జరిగిందన్నారు. మున్ముందు పేదలకు మరిన్ని సేవలు అందిస్తానమన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -చిట్యాల



తనతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుని కుటుంబానికి బుధవారం తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు.పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన చిత్రగంటి ప్రభాకర్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా తనతో పాటు కలిసి చదువుకున్న తోటి స్నేహితులందరు కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాగర్ల మహేష్, జిట్ట నరేష్,కదారి వెంకన్న,కె శ్రీశైలం,వి ఊషిరం,జి కృష్ణ,జి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కళాభారతి ఆడిటోరియంను అందుబాటులోకి తేవాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- పులి శేషయ్య స్మారక రంగస్థల పురస్కార నాటకోత్సవాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో నిర్మించిన కళాభారతి ఆడిటోరియం వెంటనే కళాకారులకు, సాంస్కృతిక కార్యక్రమాలకు అందుబాటులోకి తేవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు .బుధవారంపట్టణంలోని హౌజింగ్ బోర్డ్ శ్రీ వేంకటేశ్వర దేవాలయలో పులి శేషయ్య స్మారక రంగస్థల పురస్కార నాటకోత్సవం, ధరావత్ శివరాంనాయక్ జానపహాడ్ సంతాప సభ బోయన పల్లి భుజంగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.తడకమళ్ళ రాంచందర్ రావు, సూలూరి శివసుబ్రహ్మణ్యం, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, యస్.కె.ముస్తఫా, డి.వెంకటేశ్వర్లు లను వారి కళాసేవకై పులి శేషయ్య స్మారక పురస్కారాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పులి కృష్ణమూర్తి, జిల్లా నాటకసమాజాల సమాఖ్య అధ్యక్షుడు పరిమి రామావతారం, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జి.పుల్లయ్య, దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు సూదిని వెంకటరెడ్డి, కన్నెగుండ్ల రంగయ్య జి.సాయిలు, పులిశేషయ్య కుమారుడు డా: పులి శ్రీనివాస్ శర్మ, ఖమ్మం రంగాచారి పాల్గొన్నారు.

ర్యాగింగ్ విష సంస్కృతి వద్దు.. చదివే ముద్దు

- డీఎస్పీ కె.శివ రాం రెడ్డి



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాగింగ్ విష సంస్కృతి వద్దు.. లక్ష్యం దిశగా చదివే ముద్దు అని నల్లగొడ డీఎస్పీ కె శివరాం రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు. యాంటి ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలని ,తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మేలగాలని అన్నారు. తోటి విద్యార్థులపై ర్యాగింగ్ కి పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ప్రోహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ 1997 చట్ట ప్రకారం ర్యాగింగ్‌కి పాల్పడి ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని అన్నారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను,వ్యక్తిని అవమానపరచుట, భయపెట్టి, భయం కలిగేటట్లు చేయుట వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించిన. కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.సరదా కోసం చేసే ర్యాగింగ్ వల్ల అనర్థాలు జరుగుతాయని, చట్టాలు కూడా చాలా పటిష్టంగా ఉన్నాయని, రాగింగ్ చేస్తే కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్ కి పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100, ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా శ్రీవాణి, వైస్ ప్రిన్సిపల్ రామచంద్ర, రాధాకృష్ణ, డాక్టర్ శివ కుమార్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి టూ టౌన్ ఎస్ఐ నాగరాజు , కళాబృందం సభ్యులు పాల్గొన్నారు .



వ్యాసరచనలో కీర్తనకు బహుమతి

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గ్రంథాల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీలో నల్లగొండ లో గల బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కీర్తన వ్యాసరచన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ.లో బుధవారం జరిగిన బహుమతి ప్రధానం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ బహుమతి అందజేశారు. వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన కీర్తనను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల శంకరయ్య అభినందించారు.

విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ -కేతెపల్లి

గురుకుల పాఠశాల విద్యార్థుల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మండలంలోని మూసీ ప్రాజెక్టు వద్ద ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర గురుకుల పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. మంగళవారం గురుకుల పాఠశాల విద్యార్థి పాముకాటు గురైన వార్త తెలుసుకొని పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ఆవరణలోని శానిటేషన్ సరిగా లేదని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను తొలగించి శుభ్రపరచాలని సూచించారు. పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాల గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. మరలా పది రోజుల తర్వాత పాఠశాలను సందర్శిస్తానని చెప్పారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. అనంతరం పాము కాటు గురైన విద్యార్థిని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. విద్యార్థి పరిస్థితి నిలకడగా ఉండడంతో అధికారులు ఊపిరి పిలుచుకున్నట్లు అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో బి. శ్రీనివాసరావు రీజనల్ కోఆర్డినేటర్ సంధ్య ఎంఈఓ రాజేంద్రప్రసాద్ పాఠశాల ప్రిన్సిపాల్ జి ధనమ్మ పంచాయతీ కార్యదర్శులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని వేగవంతం చేయండి : కలెక్టర్

నకిరేకల్ : పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాస్పత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఏరియాస్పత్రిని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఆస్పత్రిలోని క్యాజువల్టీని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఆస్పత్రికి వస్తున్న ఇన్ పేషెంట్ల సంఖ్య ,అవుట్ పేషెంట్లు, ఎమర్జెన్సీలో చేరుతున్నవారి సంఖ్య, తదితర వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి రిజిస్టర్లు నిర్వహిస్తున్నారని, ఆసుపత్రి సేవలు ఎలా అందిస్తున్నారని తెలుసుకున్నారు .అనంతరం లేబర్ రూమ్ ను సందర్శించి ప్రసవాల పరిస్థితిపై ఆరా తీశారు. ప్రసవం ముందు గర్భిణులకు ఇస్తున్న కౌన్సిలింగ్, సాధారణ, సిజేరియన్ ప్రసవాలపై వివరాలను అడిగారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చి నకిరేకల్ పరిసర ప్రాంతాలలో కంపెనీలలో పనిచేస్తున్న కార్మికుల కోసం ప్రత్యేకించి వచ్చేవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఈ శిబిరంలో అన్ని



రకాల పరీక్షలు నిర్వహించాలని డాక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ జమీరుద్దీన్, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి



ఎరువుల షాపు నిర్వాహకులు రైతులకు నాణ్యతతో కూడినటువంటి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను విక్రయించాలని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి అన్నదాత ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాన్ని వారు ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల షాపు నిర్వాహకులు బ్రాండెడ్ కంపెనీలకు సంబంధించినటువంటి అన్ని రకాల మందులను రైతులకు విక్రయించాలని నాణ్యత లేనటువంటి మందులను విక్రయించవద్దని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూర్ వేమన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికీ అండగా ఉంటా

- డీసీసీబీ చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు

ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని డీసీసీబీ చైర్మెన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . బుధవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన చెరుకూరి ముత్తమ్మ ,మేక బాసిరెడ్డికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల గ్రామాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. కల్వకుంట్ల గ్రామంలో నిర్వహించే ఇంటిగ్రేట్ పాఠశాలతో నియోజవర్గంలోనే ప్రత్యేక గుర్తింపు లభించనుందని అన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ,మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం , గ్రామ శాఖ అధ్యక్షులు బొందురవి ,స్వామి ,యాబీష్ రెడ్డి , ,మల్లేష్, యాదయ్య ,వెంకన్న తదితరులు ఉన్నారు.




వాసవి మాత విగ్రహ ప్రతిష్ఠాపనలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- చండూరు

నకిరేకల్ ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో జరిగిన వాసవి మాత గుడిలో వాసవి మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం లో నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ , రాజకుమారి దంపతులు పాల్గొని బుధవారం ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కుల దేవత వాసవి మాత అనుగ్రహం ఆర్యవైశ్యులు అందరికి కలగాలని, ప్రతి ఒక్క రు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. దేవాలయం కోసం కిలో వెండి ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో చండూర్ వాసవి మాత గుడి చైర్మెన్ తేలుకుంట్ల జానయ్య, మైక్రాన్ సర్ఫ్ కంపెనీ డీలర్ పోలా శ్రీనివాస్, తేలుకుంట్ల రాజకుమారి, తేలుకుంట్ల కృష్ణ లీల,జిల్లా మాజీ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శెట్టి శ్రీనివాస్,నకిరేకల్ పట్టణ వైశ్య సంఘము అధ్యక్షులు వీర్ల పాటి నర్సింహా రావు, మండల వైశ్య సంఘంఅధ్యక్షులు బ్రహదేవర రామ్మోహన్, గర్రె వెంకన్న, బ్రహదేవర పద్మ, వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా సైదులు

నవతెలంగాణ- కట్టంగూర్



సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా ఇస్మాన్ పల్లి గ్రామానికి చెందిన పెంజర్ల సైదులు మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామంలో జరిగిన పార్టీ ఎనిమిదవ మండల మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో 19 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సైదులు విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

కంటి చూపు ప్రసాదించడం అభినందనీయం

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కంటి చూపు లేని వారికి కంటిచూపు ప్రసాదించడం అభినందనీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం టీకేవీ రంగాచార్య రంగనాయకమ్మ మెమోరియల్ కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కంటి చికిత్స అందిస్తూ వారికి చూపుని అందిస్తున్న లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఇలాగే వారి సేవలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. గ్రామాలలో కూడా వారి సేవలను అందిస్తూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, లయన్స్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులు డాక్టర్ జె. రాజు, ముక్కపాటి వెంకటేశ్వరరావు, జూలకంటి మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీఎల్ ఆర్

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు గుడిపాటి నవీన్ సహకరంతో అయ్యప్ప మాలధారణ స్వాముల కోసం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంబించారు. నిర్వాహకులతో కలసి స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్వాములు అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. దీనికి సహకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు , గుడిపాటి నవీన్ బ్రదర్స్, బండారి కుశలయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ముది రెడ్డి నర్సిరెడ్డి, నాగలక్ష్మీ, జలెందర్ రెడ్డి, ప్రసాద్,అనిత, రవి నాయక్, రాజేందర్, దేశిది శేఖర్ రెడ్డి, బల్గురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం జరగాలి

డ్రైనేజ్ కాలువలకు శాశ్వత పరిష్కారం జరగాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం రాజీవ్ చౌక్ రౌండ్ వద్ద మురికి కాల్వను శుభ్రం చేయించారు.ఇక్కడ గత కొన్ని సంవత్సరాలుగా వర్షం పడినప్పుడు డ్రైనేజ్ నిడిపోయి రోడ్డుపై నీరు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. మరలా ఈ సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం జరగాలని ఆదేశించారు.

ఎర్ర జెండాను ఆదరించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ -క్లాక్‌టవర్

ఎర్ర జెండాను ఆదరించి, ప్రజా పోరాటాలను బలపరిచి సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ఉద్యమాలకు విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జిల్లా 21 వ మహాసభల సందర్భంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా నల్గొండ మండలం అన్నారెడ్డి గూడ గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న డిసెంబర్ 2'3'4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జిల్లా 21 వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం, ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఏళ్ల గడిచిన ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన చిన్న సన్న కారు, మధ్యతరగతి రైతాంగంకు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాల భూములు బిల్లుగా మారిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ , మండల కార్యదర్శి నలుపురాజు సైదులు మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న కొత్త అంజయ్య భక్తుల వెంకన్న చంద్రశేఖర్ బొందయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

2,3,4తేదీల్లో మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

డిసెంబర్ 2 ,3 ,4 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా మహాసభలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2న మిర్యాలగూడ లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు.కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనా కొనసాగిస్తాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని చెప్పారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. రైతులు పండించిన వరి పత్తి వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి,సీనియర్ నాయకులు పగిడోజు రామూర్తి, మండల నాయకులు కందుకూరు రమేష్,క న్నెకంటి కన్నెకంటి రామకృష్ణ, పోలేపల్లి గోవిందరెడ్డి, చనగాని సైదమ్మ, చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, పురాణపు లింగయ్య,మట్టపల్లి వెంకటేశ్వర్లు, పొదిలా శ్రీనివాస్,బొగ్గారావు కృష్ణ, కాంతరెడ్డి, నాగేశ్వరావు,నాగ్ హుస్సేన్, నాగేంద్ర ప్రసాద్, మంగ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కాదు.. రోత ముఖ్యమంత్రి

- ఏం చేశారని విజయోత్సవ సభలు..?
- దమ్మున్టే ఎన్నికల హామీలను అమలు చేయండి
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ- నకిరేకల్

రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదని, అసభ్య పదజాలంతో దూషించే రోత ముఖ్యమంత్రి అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దుయ్యబట్టారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టడం మాని హామీల అమలుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. వరంగల్ సభలో ప్రసంగం చూస్తుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడడం లేదన్నారు. మాట్లాడే భాషను మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే ప్రజల నుండి స్పందన లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లో ఏం సాధించిందని విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఫార్మా పేరుతో రైతులపై అక్రమ కేసులు పెడుతున్నందుకు చేస్తున్నారా....? రైతు రుణమాఫీ ఎగ్గొట్టినందుకా..? పింఛన్లు పెంచుతామని చెప్పి తప్పినందుకా..? లగచర్లలో ప్రజలను అవస్థలు పెడుతున్నందుకు..? ఎందుకు విజయోత్సవ సభలు చేస్తున్నారని నిలదీశారు. ఇంకా 50 శాతం రుణమాఫీ కాలేదన్నారు. ముఖ్యమంత్రికి రుణమాఫీ లెక్కలు సరిగా తెలియవన్నారు. రైతు భరోసా ఇవ్వలేదన్నారు. అంబానీ, ఆదాని లతో చేతులు కలిపి రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి దోచుకుంటున్నారన్నారు. అనేక హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్యూర్ అయిందని మండిపడ్డారు. ఏడాది పాలనలో ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. దమ్మున్టే ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని దయ్యబట్టారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు మున్సిపల్ మాజీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ నాయకులు మాద నగేష్ గౌడ్, గొర్ల వీరయ్య, సామ శ్రీనివాసరెడ్డి, పెండెం సదానందం, యానాల లింగారెడ్డి, రాచకొండ వెంకన్న, దైద పరమేశం, పల్లె విజయ్, గుర్రం గణేష్, అఖిల్ పాల్గొన్నారు.

పోటాపోటీగా పాల్వాయి జయంతి వేడుకలు

నవతెలంగాణ - చండూరు



మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీల నాయకులు పొటా పోటీగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలోని ఆయన విగ్రహానికి మొదట ఆయన కుమారులు పాల్వాయి శ్రవణ్ కుమార్ రెడ్డి, పాల్వాయి శంతన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి కూతురు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వేసిన పూలదండలను బీఆర్ఎస్ నాయకులు తొలగించటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరం తెలుపగా ఇరు పార్టీల నాయకుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. కాగా పాల్వాయి కుటుంబంలో గత కొంత కాలంగా ఆస్తి తగాదాలు నెలకొన్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు వేర్వేగా నివాళులు అర్పించడం సర్వత్రా చర్చనీయాంశమైంది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్,మహమ్మద్ ఘని, కల్లేట్ల మారయ్య పన్నాలా లింగయ్య రామ్మూర్తి బోయపల్లి స్వామి, ఇరిగిమారయ్య, పంతంగి గిరి, నల్ల స్వామి, బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు సతీష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్, జానయ్య ,సుదర్శన్, పాల్వాయి అభిమానులు పాల్గొన్నారు.

వందరోజుల ప్రణాళికను అమలు చేయాలి

- డీటీడీఓ రాజ్ కుమార్



నవతెలంగాణ - పెద్దవూర

విద్యార్థులకు వందరోజుల ప్రత్యేక ప్రణాళిక ను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను,వసతి గృహ పరిసరాలు, తరగతి గదులు, వసతి సౌకర్యాలను, భోజనశాలను పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. హాస్టల్‌లో ప్రతి విద్యార్థినితో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు సాధించాలని సూచించారు.వసతి గృహంలో అందుతున్న వసతులు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ నాయక్,వార్డెన్ కోల్లు బాలకృష్ణ,ఉపాధ్యాయులు కృష్ణ, షబ్బీర్, సంధ్య, షాహీన్,రామయ్య,సైదులు, శాంతి ఉన్నారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కమిటీ కృషి చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు కోరారు. బుధవారం స్థానిక పాత మిర్చి యార్డ్‌లో జిల్లా దివ్యాంగుల హక్కుల సాధన సమితి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వీరమల్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి జయ కృష్ణ, ఉపాధ్యక్షులు ఏలే జానయ్య, అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి, విహెచ్‌పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జహీర్ బాబా, ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు అరవపల్లి లింగయ్య, టి ఆర్ వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయీమ్, బి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కోదాడటౌన్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలను ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎర్నేని టవర్స్ వద్ద నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎర్నేని కుసుమ, బాబు దంపతులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,వరప్రసాద్ రెడ్డి,వంటి పులి వెంకటేష్, ముత్తినేని సైదేశ్వరరావు, నెమ్మది దేవమని, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, గరినే శ్రీధర్, డేగ శ్రీధర్, కోటిరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, చేపల భాస్కర్, పంది తిరపయ్య, లైటింగ్ ప్రసాద్, నలజాల శ్రీనివాసరావు, అప్పారావు, బాగ్దాద్, షమీ పాల్గొన్నారు.

సన్నాలకు.. పంగనామాలు !

- ఐకేపీ కేంద్రాల్లో పెరిగిపోతున్న సన్న ధాన్యం నిలువలు
- ఆవేదన చెందుతున్న రైతులు

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గ మండలాల పరిధిలోని పలు గ్రామాలలో ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు దాటినప్పటికీ దొడ్డు ధాన్యం కాంటాలు వేస్తూ.. గత వారం రోజుల నుండి ఎగుమతులు చేస్తున్నారే తప్ప సన్నధాన్యం నేటికీ కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటల గిట్టుబాటు ధర కోసం ఐకెపి కేంద్రాల్లో పోస్తే రూ.500 బోనస్ ఇస్తామని రైతులకు ఆశ చూయించడంతో రైతులు సన్నధాన్యాన్ని ఐకేపీ కేంద్రాలలో పోసి ఆరబోసి పట్టి మ్యాచరు వచ్చినప్పటికీ రైతులు ఇంకా తాము ఎన్ని రోజులు ఐకెపి కేంద్రాల్లో మగ్గాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నాధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులకు 500 రూపాయల బోనస్ కూడా ఇస్తామని ప్రకటించిన నేటి వరకు తుంగతుర్తి నియోజకవర్గం లోని 9 మండలాల్లో ఎక్కడ కూడా సన్న ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. నియోజకవర్గంలో అధికారులు తోపాటు శాసన సభ్యులు కూడా విస్తృతంగా పర్యటిస్తున్న రైతుల సమస్యలు పట్టించుకోవడంలేదని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మాకు వ్యవసాయం చేసుకోవడానికి మరల యాసంగి నారు పోసుకోవడానికి దున్నుకోవడానికి సమయం దగ్గరలో పడుతుంది కాబట్టి ఒకపక్క మబ్బులతో భయభ్రాంతులు చెందుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి సన్నధాన్యాలను మిల్లులకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని మండలంలోని పలు గ్రామాల ఐకెపి కేంద్రాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన ప్రభుత్వం రైతుల రాజ్యమంటూ మా రైతన్నలను మరిచిపోయి నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు మా రైతుల మీదనే అందరూ కపట ప్రేమ చూపిస్తూ పేపర్లలో ఫోజులిస్తూ కల్లబొల్లి మాటలు చెప్పడమే తప్ప చేతలు ఏమీ లేవని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు మూడు రోజులలో మీరు సన్నధాన్యం కాంటాలు వేయకపోతే మేము రోడ్డు ఎక్కేది ఖాయమన్నారు. మేము ఆరు కాలము కష్టపడి పంట పండిస్తే గిట్టుబాటు ధర కోసం ఐకెపి కేంద్రంలో పోసినప్పటికీ మాకు ఇన్ని బాధలు పెట్టి రైతు ప్రభుత్వం అంటారా అని పలువురు రైతుల అన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-కోదాడరూరల్



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రైతులకు సూచించారు. బుధవారం కోదాడ పీఏసీఎస్ పరిధిలోని తమ్మర గ్రామ శివారులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ఇచ్చిన గైడెన్స్ ప్రకారం ధాన్యం కొనుగోలు నడుస్తున్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా 60 వేల ఎంటీలకు పైగా ధాన్యం కొనుగోలు చేసామన్నారు. మండల స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. తాసిల్దార్ ,ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారిని, పోలీసులు, ఐకెపి సెంటర్ ఉంటే ఏపీఎం, లేక పిఎసిఎస్ ఉంటే వాటికి సంబంధించిన వారితో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీ సభ్యులు మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి అని వారికి ముందోస్తు ఆదేశాలు ఉన్నాయి అన్నారు. జిల్లాలో కూడా సంబంధించిన అధికారులతో డైలీ వీడియో కాన్ఫరెన్స్ గాని, టెలి కాన్ఫరెన్స్ గాని తీసుకుని ఆ మండలంలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగే విధంగా చూడాలన్నారు. ముందుగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోసుకోవడానికి స్థలం సరిపోడం లేదని ఎక్కడ ఆరబోసుకోవాలో అర్థం కాని పరిస్థితి అనీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కరిస్తామని మరికొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం పిఎసిఎస్ సిబ్బందిని టక్ షీట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిమిర్యల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ముందుగా మండల పరిధిలోని అల్వాల్ పురం గ్రామంలో ఉన్న వెంచర్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కొత్త రఘుపతి, ఏఓ రజని, సిఈఓ లు కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సత్యనారాయణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-నూతనకల్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ కట్ట సత్యనారాయణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కట్ట సత్యనారాయణ రెడ్డి మృతదేహంపై బుధవారం అరుణపతాకాన్ని కప్పి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. మృతునికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కామ్రేడ్ కట్ట సత్యనారాయణ రెడ్డి విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐలో పనిచేస్తూ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ యువజన సంఘం నాయకుడిగా డివైఎఫ్ఐకి తన సేవలు అందించాడని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా ఎన్నికై పార్టీకి సేవలు అందిస్తూ గ్రామ స్థాయిలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం చెయ్యటంలోను భూమికొలతల్లో లెక్కలు చెయ్యటంలో ముందు ఉండే వాడు అని గుర్తు గుర్తు చేశారు. ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత గ్రామంలో పార్టీబలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, నాయకులు సామ వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తోట్ల లింగయ్య, కూసు సైదులు, బత్తుల తిరుమలేష్, అంజపల్లి లక్ష్మయ్య, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, జటంగి లింగయ్య, కట్ట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బయ్య మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం క్వింటా బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు. వారివెంట మాజీ ఉపసర్పంచ్ బయ్య వీరయ్య రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, బయ్య లింగయ్య, గాజుల ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, సీనియర్ నాయకులు బయ్య సైదులు, బయ్య గంగయ్య, బొర్ర లింగయ్య, గంగయ్య, జటంగి శ్రీను, పెద్దింటి నాగలింగం, ఏనుగుతల కృష్ణ, మరిపెద్ది రమేష్ పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో ప్రారంభమైన కొనుగోళ్లు

నవతెలంగాణ-మునగాల



మునగాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో బరాత్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ముమ్మరంగా కొనుగోళ్ళు ప్రారంభమైనట్లు మునగాల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం కొనుగోలు సెంటర్ వద్ద కొనుగోళ్లను పరిశీలించి మాట్లాడారు. ఈ నెల19 వరకు ఒక్క బరాత్ గూడెం సెంటర్‌లోనే 39మంది రైతుల నుంచి 4,568 బస్తాల సాంబ మసూరి ధాన్యం కాంటా వేసినట్లు చెప్పారు. ఈ రోజు మంగళవారం కూడా 1,200బస్తాల ధాన్యాన్ని కాటా వేసినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి రోజు లారీ ల్లో లోడ్ చేసి కోదాడ రైస్ మిల్లుకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 19మంది రైతుల ఖాతాల్లో 24లక్షల 39వేల 712రూపాయలు వడ్ల డబ్బు చెల్లించినట్లు తెలిపారు. తహసీల్దారు వెంట సంఘం సిఈఓ రాజుల బసవయ్య ఉన్నారు.

ధర్మ జాగరణ సమితి హిందూ చైతన్య రథయాత్రకు ఘన స్వాగతం



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలానికి చేరుకున్న ధర్మజాగరణ సమితి తెలంగాణ హిందూ చైతన్య రథయాత్ర నార్కెట్‌పల్లి మండలం చెరువుగట్టు నుండి బయలుదేరిన రథయాత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు సందర్శించే క్రమంలో సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి మండల కేంద్రానికి బుధవారం ఉదయం చేరుకుంది. దీంతో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు తదితర భక్తులు రథయాత్రను ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయ్యప్ప గురు స్వాములు బేతోజు భాస్కరాచారి, కొత్తగట్టు యాదగిరి, నవీను, సురుగురు శ్రీనివాస్,శేఖర్, భైరబోయిన చెన్నకేశవులు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణకు ఈ రథయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రాజు, రమేష్, జైపాల్ రెడ్డి, రాకేష్,సందీప్, శివ స్వాములు నాగాచారి, చేను శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ-మఠంపల్లి



మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో బుదవారం మత్తు పదార్థాల నిర్ములనపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భగా ఎస్సై రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

తాడి చెట్టుపై నుండి పడిన గీత కార్మికునికి గాయాలు

నవ తెలంగాణ-ఆత్మకూరు ఎస్



తాడి చెట్టుపై నుండి పడిన గీత కార్మికునికి గాయాలైన ఘటన మండలంలోని మాక్తా కొత్తగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. గ్రామానికి చెందిన చామకూరి పెద్ద ఉప్పలయ్య రోజు మాదిరి తాడి చెట్టు ఎక్కుతుండగా ప్రమాద వశాత్తూ మోకు జారి తాడి చెట్టుపై నుండి కింద పడి తీవ్ర గాయాల పాలైనాడు. అతనిని సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతనికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజి బాబు కొత్త గూడెం సొసైటీ అధ్యక్షులు కాసాని సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

తులసి వనంలో రేవంత్ రెడ్డి గంజాయి మొక్క !

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



సీఎం రేవంత్ రెడ్డి తులసి వనంలో గంజాయి మొక్క లాంటి వారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిఎస్ఐ చర్చిని ప్రారంభించి మాట్లాడారు. చావు నోట్లో తల దూర్చి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను ప్రతి సభలో రేవంత్‌రెడ్డి తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో నెరవేరుస్తామని చెప్పి, పది నెలలైనా వాటి అమలు ఊసే లేదన్నారు. రైతుల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. రైతు భరోసా ఇంతవరకు రైతులకు ఇవ్వలేదన్నారు. కెసిఆర్ కృషి వలన నిర్మించిన ప్రాజెక్టుల వల్ల తుంగతుర్తి నియోజకవర్గంలో ఒక లక్ష 25 వేల ఎకరాలకు సాగునీరు అందించడం వలన 12 లక్షల టన్నుల వరి ధాన్యం పండిందన్నారు. తెలంగాణ జాతిపిత లాంటి కెసిఆర్‌ను పట్టుకొని ఆనవాళ్ల లేకుండా చేస్తానంటూ ప్రగల్బాలు పలకడం చూస్తుంటే ఆయన తులసి వనంలో గంజాయి మొక్క లాంటివాడని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని దళారులకు మిల్లర్లకు అమ్ముకుంటున్నారని అన్నారు.రేవంత్ ప్రభుత్వం మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తూ గతంలో ఉన్న సీఎంఆర్ ధాన్యం బ్యాంకు గ్యారంటీల పేరుతో మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా మూసి ప్రక్షాళన దగ్గరికి వెళ్లిన లేక ధాన్యం కొనుగోలు దగ్గరికి వెళ్లిన ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఉందన్నారు.అసలు మూసి ప్రక్షాళన ప్రారంభించింది కేసీఆర్ అని అన్నారు.మూసి ప్రక్షాళన కోసం ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం 16 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించిందని గుర్తు చేశారు.మూసి ప్రక్షాళన పేరుతో రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని దోపిడిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయంలో 15 వేల కోట్లు వస్తే ఈ ప్రభుత్వంలో 12 వేల కోట్లకు ఆదాయం పడిపోయిందని ఇది ప్రభుత్వానికి చేతగానితనానికి నిదర్శనం అన్నారు.ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తూ ప్రభుత్వాన్ని నడపడానికి చేతకాకపోతే వెంటనే పదవి నుండి దిగిపోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఏర్పడి సంవత్సరమైనా మంత్రివర్గ విస్తరణ చేసే ధైర్యం లేని రేవంత్ రెడ్డి కేసీఆర్ గురించి మాట్లాడడం అవివేకమన్నారు. ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అభివృద్ధి కుంటు పడకుండా నిర్విరామంగా ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్,నాగారం మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, తిరుమలగిరి మండలం అధ్యక్షులు రఘునందన్ రెడ్డి,మట్టిపెల్లి వెంకట్, దుర్గయ్య,కడారి దాసు,గుండగాని వెంకన్న,ఉప్పుల సైదులు,గోపగాని శ్రీను,టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భార్య వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం !

- తన చావుకు మొదటి భార్య, పోలీసులే కారణమంటూ నిద్ర మాత్రలు వేసుకున్న యూసఫ్

నవతెలంగాణ-కోదాడరూరల్



కట్టుకున్న భార్య, పోలీసుల వేధింపులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన పట్టణంలోని భవాని నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని భవాని నగర్‌కు చెందిన యూసఫ్‌కు ఇద్దరు భార్యలు కాగా మొదటి భార్య సనకు యూసఫ్‌కు ఆస్తి పంపకాల విషయంలో గత కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై మొదటి భార్య యతిరాజ్ పురం తండా గ్రామానికి చెందిన షేక్ సనాతో వివాహం జరిగింది. వారికి ఒక పాప బాబు ఈ మధ్య కాలంలో గొడవలు జరగడంతో వేరుగా ఉంటున్నారు. యూసుబ్ మరొక పెళ్లి చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. యూసఫ్‌కి పట్టణంలోనీ శిరిడి సాయి కాలనీలో ఒక ఐదు ఎకరాల పొలం ఉంది. అందులో 5000 గజాలు ఆస్తికావాలని సనా పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నాలుగు రోజుల క్రితం పెద్దమనుషుల సమక్షంలో 3200 గజాలు ఇచ్చేటట్టు ఖరారు అయింది. మరి ఏమైందో తెలియదు బుధవారం తెల్లవారుజామున మేళ్లచెరువు పోలీస్ స్టేషన్లలో మరలా ఫిర్యాదు చేసింది. కాగా తన మొదటి భార్య తనపై అన్యాయంగా కేసులు పెడుతూ వేధింపులకు గురిచేస్తుందని ఆరోపిస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఘటనకు సంబంధించి యూసఫ్ సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. తనను తన మొదటి భార్య గత కొద్ది రోజులుగా మేళ్లచెరువు, కోదాడ పట్టణ పోలీసులతో కలిసి బెరింపులకు పాల్పడటమే కాక ఆస్తిని ఆమె పేరు మీదకు రాసివ్వాలని వేధిస్తున్నారని ఆరోపించారు. ఆస్తి రాసిఇవ్వడానికి అంగీకరించినప్పటికీ కేసులు ఉపసంహరణకు ఒప్పుకోవడం లేదని, తలుపులు కొడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వీరి వేధింపులను భరించలేక బలవన్మరణానికి పాల్పడాలని నిర్ణయించుకుని నిద్రమాత్రలు వేసుకున్నట్లు చెప్పారు. తన చావుకు పూర్తి కారణం మొదటి భార్య సన, తన బావమరిది పాషా, పోలీసులే అని సెల్ఫీ వీడియో తీసుకొని వివరాలను వెల్లడిస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతూ ఆరోపించారు.

పెట్టుబడికి అప్పు.. తర్వాత దోపిడీ !

నవతెలంగాణ-మునగాల



వ్యాపారస్తులు రైతులకు ముందుగా పెట్టుబడి కోసం అప్పులు ఇచ్చి అటు తరువాత పంటలు చేతికి రాగానే వారిని దోచుకుంటున్నారు. రైతులకు వ్యవసాయ సీజన్ ప్రారంభ దశలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అవసరం అవుతాయి. చేతిలో దమ్మిడి లేకపోవటంతో ఫర్టిలైజర్ పెస్టిసైడ్ విత్తన దుకాణదారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా నాసిరకం పురుగు మందులు, విత్తనాలను అధిక ధరలకు అంటగడుతున్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో అసలు వడ్డీలు కలిపి మొత్తం అప్పును రాబట్టుకుంటున్నారు. అప్పులను రాబట్టుకు నేందుకు కొంత మంది వ్యాపారులు ధాన్యం వ్యాపారాలు చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారు. ధాన్యం నాసిరకంగా వుందని, తాలు, మట్టి పెల్లలున్నాయని పేచీలు పెడుతూ ధరలను తగ్గించి రైతులను ముంచుతున్నారు. పంటలు నూర్పిడి సమయంలో ధాన్యం ధరలను నిర్ణయించేది ఈ పెట్టుబబడి వ్యాపారులే. ధాన్యం ధరలు నిత్యం వీరి చుట్టే తిరుగుతుంటాయి. వీరు రేటు ఎంతంటే అంతే. రైతుల నుంచి ధాన్యాన్ని తక్కువ ధరలకు కోనుగోలుతో చేసి మిల్లర్లకు అధిక రేట్లకు అమ్ముకొని లాభాలు గడిస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. రైతుకు మరోదారి లేక పోవటంతో పండిన పంటను అయిన కాడికి అమ్ముకుంటున్నారు. రైతాంగానికి బ్యాంకు నుంచి సకాలంలో రుణాలందక ప్రయివేటు వ్యాపారుల భారీన పడుతున్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ఇష్టానుసారం కల్తీ ఎరువులు పురుగుమందులు, విత్తనాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ వ్యాపారాలు లాభసాటిగా వుండటంతో పల్లెల వరకు వ్యాపించాయి. పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు మిత్తిలు పేరిగిపోతాయనే ఆందోళనతో రైతులు ధాన్యాన్ని ప్రయివేటు వ్యక్తులకే నిలువునా అమ్ముకుంటున్నారు. అక్రమ వ్యాపారాలను అడ్డుకోవాల్సిన అధికారులు అవేమి పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతాంగానికి బ్యాంకు రుణాలు విరివిగా అందించి ప్రయివేటు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలి

- జాయింట్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-అర్వపల్లి



ధాన్యం కొనుగోలును సక్రమంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం అయిన మండల కేంద్రంలోని అడవి వేముల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తూకాలను సక్రమంగా నిర్వహించాలని, రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం బస్తాలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలన్నారు రైతుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సకాలంలో రైతులకు చెల్లి బొంద ఎలా చూడాలన్నారు అనంతరం ఆయన మండలంలోని రామన్నగూడెం వద్ద సమగ్ర సర్వేను సమగ్ర సర్వేను పరిశీలించారు సర్వే చేస్తున్న వారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ వెంకటరెడ్డి జలంధర్ ఏఈవో సత్యం ఎన్యుమరేటర్లు ఉన్నారు.

చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ నాయకులు బి.వెంకటేష్ నూతనంగా ఏర్పాటు చేసిన రాంరెడ్డి చికెన్ సెంటర్‌ను బుధవారం మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చికెన్ సెంటర్ మంచి లాభాలతో ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం చికెన్ సెంటర్ యజమాని వెంకటేష్ వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్, జిల్లా నాయకుల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, రాములు నాయక్ పాల్గొన్నారు.



అన్నదానం మహాదానం: సీఐ రాము

నవతెలంగాణ-కోదాడరూరల్

అన్నదానం మహాదానమని టౌన్ సీఐ రాము అన్నారు. బుధవారం పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డు బైపాస్ పక్కన స్వర్గీయ గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలోనీ సన్నిధానంలో అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం ఎస్సై సైదులుతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు నీ అభినందించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ... స్వాములకు అన్నదానానికి అన్నదాత జుట్టుకొండ సత్యనారాయణ సొసైటీ చైర్మన్ రాయినిగూడెం అన్నదాతగా వ్యవరించారు. 10వ రోజు 400మంది అయ్యప్ప, శివ, సర్వ దీక్ష స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటసూర్యరెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి 8వ వార్డులో బుధవారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం వార్డులోని ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర సీసీ రోడ్లను మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్,నాయకులు గిలకత్తుల రాము గౌడ్ మరియు తదితర కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

'పేదలకు అండగా ఉత్తమ్'

నవతెలంగాణ-పాలకీడు



నిరుపేదలకు మంత్రి ఉత్తమ్ కొండంత అండగా నిలుస్తున్నారని, మాజీ సర్పంచ్, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ అన్నారు. బుధవారం బెట్టే తండా గ్రామంలో బండావత్ కమ్లికి మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు, మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషి మరువలేమని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామారావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేష్, శివాజీ కిషన్, వినోద్, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

రామన్నపేటలో 24న సదర్ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

ఘనచరిత్ర కల్గిన యాదవుల ముఖ్యమైన పండుగలలో ఒకటైన సదర్ సమ్మేళనాన్ని ఈనెల 24న మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అఖిలభారత యాదవ మహాసభ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు యాదవ మహాసభ మండల అధ్యక్షులు తిరుగుడు మల్లికార్జున్ తెలిపారు.బుధవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.సదర్ సమ్మేళనం పండుగ దేశస్వాతంత్ర్యానికి ముందు 1946లోనే మొదటిసారి మన భాగ్యనగరం హైదరాబాద్‌లోని నారాయణగూడ వైఎంసీఏ నిర్వహించినట్టు తెలిపారు.సదర్ అనగా ఆత్మవిశ్వాసం, నాయకుడు, ప్రధానమైనది అని అర్థం. అంటే ఆత్మవిశ్వాసం కల్గిన ప్రధానమైన నాయకుడు యాదవుడన్నారు.యాదవుల నాయకత్వంలో ప్రత్యేకంగా వ్యవసాయంతో పాటు, గోవులను, పశుసంపదను పూజించడం అనేది అనవాయితీగా వస్తుందన్నారు.సదర్ అంటే దున్నపోతుల ఉత్సవమని అంటారన్నారు.

నవతెలంగాణ 3
యాదాద్రి భువనగిరి
గురువారం | నవంబర్ 21, 2024 | www.navatelangana.com

వంచగూడెంలో పశువైద్యశిబిరం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గోలనుకొండ మధిర గ్రామం వంచగూడెంలో, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్స శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి పశు వైద్యులు చికిత్స చేశారు. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. చూడి పరీక్షలు నిర్వహించారు.దూడలకు నట్టల నివారణామందులను పంపిణీ చేశారు. రైతులకు కృత్రిమ గర్భధారణ, మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించారు. పశువులకు విటమిన్ ఇంజక్షన్లు ఇచ్చారు., పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ నవీన్ రెడ్డి , సూపర్వైజర్ భానుచందర్ ,గోపాల మిత్రులు శ్రీకాంత్ ,కుమారస్వామి ,సుధాకర్,రైతులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సైట్ సందర్శనలో పాల్గొన్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



పార్లమెంటరీ గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటి సమావేశంలో గోవా ప్రభుత్వ సభ్యులు, అధికారులతో కలిసి చైర్మెన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీ మెంబర్ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పలు సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

ఇటీవల అనారోగ్య కారణంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరమైన చెక్కును బుధవారం మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారుడు నిలిగొండ సైదులుకు రూ. 37,500 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, లింగాల జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ పురుగుల వెంకన్న,ఓబీసీ విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్,మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ దేవరపల్లి రంగారెడ్డి, ఎండి.సమీర్,గడ్డం లక్ష్మయ్య,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంటనగేష్,కొల రాములు,చిర్రాబోయిన కొమురయ్య, గొలుసులు దుర్గయ్య,గణగాని నర్సింహ,బీసు రాహుల్,నిలిగొండ శేఖర్, మసూరం వెంకన్న,ఆసీఫ్, అన్నెపు నర్సింహ,గొలుసుల నర్సింహ,పేరంబదుర్ సునీల్, వల్లెపు వెంకటేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

26న రజకవృత్తిదారుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

రజక వృత్తిదారుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వడ్డెబోయిన వెంకటేష్ పిలుపునిచ్చారు.బుధవారం మండలపరిధిలోని పులిగిల్ల,సుంకిశాల, వెల్వర్తి,మొగిలిపాక గ్రామాలలో వారు కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన జిల్లాకేంద్రంలోని పెన్షనర్ భవనంలో రజక వృత్తిదారుల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం రజకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రజకులపై జరుగుతున్న దాడులు ,దౌర్జన్యాలు, సాంఘిక బహిష్కరణ ,అత్యాచారాలు అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టంచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రజక వృత్తిదారులను ఆదుకోవడానికి రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై చర్చించి జిల్లాలో సంఘం నిర్మాణాన్ని అన్ని మండలాలకు గ్రామాలకు విస్తరించే విధంగా భవిష్యత్ ప్రణాళిక రూపొందించడం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ జిల్లా సదస్సు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళఆశయ్య హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యూరి శంకరయ్య, కల్యూరి చంద్రయ్య కలుకూరిలక్ష్మణ్, రాచమల్ల శంకరయ్య మరికొక్కల రాములు, వడ్డెమాను మధు, అంజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-రాజపేట

పిల్లలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, సంతోషకరమైన బాల్యాన్ని గడపాలని జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు.బుధవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాజపేట మండలంలోని బేగంపేట ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి ప్రసంగించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారిని చెడు అలవాట్లకు దగ్గర కాకుండా చూడాలని సూచించారు. తెలంగాణా ప్రభుత్వం మాదకద్రవ్యాల వాడకం, రవాణాపైన ప్రత్యేక నిఘా పెట్టి,కట్టడి చేయడానికి శ్రద్ధ చూపిస్తుందన్నారు.అనంతరం మండలంలోని మల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి చందా రమేష్‌తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,వంశీధర్,ఉపాధ్యాయులు నరేష్,ప్రదీప్ ఖన్నా,రమేష్,కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని గుండ్లగూడంలో సమగ్ర కుటుంబ సర్వే ని, మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి డి.గోపాల్ బుధవారం పరిశీలించారు. ఎన్యుమరేటర్ల సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు.గ్రామంలో 250 కుటుంబాలకు గాను, 210 కుంబాలకు సంబంధించి సర్వే పూర్తయ్యిందని తెలిపారు. సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలన్నారు.వచ్చే శుక్రవారం లోపు సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి ఎస్.శ్రీనివాస్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



ఘనంగా హజరత్‌లాల్‌షావలి బాబా దర్గా గంధం ఊరేగింపు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి,పట్టణంలోని హజరత్‌లాల్‌షా వలీ బాబా రహమతుల్లా అలై దర్గా గంధం,ఊరేగింపు,ముతవల్లి దర్గా,సేవకులు,ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో,స్థానిక ఇస్లాంపూర మసీద్ నుండి భక్తుల నడుమ,భక్తి శ్రద్ధలతో, ఫఖీర్‌ల విన్యాసాల నడుమ డప్పు,చప్పుళ్లతోబుధవారం ప్రారంభమైంది. కల్మ నాతే షరీఫ్ పఠిస్తు సమద్ చౌరస్తా వద్ద ఉన్న దర్గా వరకు కొనసాగింది. దర్గాపై పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,గ్రంథాలయం చైర్మెన్ అవేస్ రహేమాన్ చిస్తీ, అహ్మద్ జమాల్‌షరీఫ్‌ఫారూఖి సయ్యద్‌రఫీఖ్, కామ్రాన్, హుస్సేన్ రెయ్యాన్, మొఖ్తార్,రిదా,మరియం కాపేరా,మరియం పాల్గొన్నారు.

23న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ క్రీడాపోటీలు

నవతెలంగాణ-భువనగిరి

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడాపోటీలు ఈనెల 23న నిర్వహించుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా,శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కె.నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 నుండి 17 ఏండ్ల లోపు బాల, బాలికలు, 18 నుండి 54 ఏండ్లు పైబడిన స్త్రీ,పురుష వికలాంగులకు ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్, భువనగిరిలో 23వ తేదీన ఉదయం 10.00 గంటలకు నిర్వహించబడునని తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయివికలాంగుల ఆటలపోటీలకు పంపిస్తామన్నారు.

ప్రజా పరిపాలన అంటే మాటలు కాదు..చేతల్లో చూపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామారం



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిపాలన అంటే మాటల్లో కాదు.. చేతల్లో చేయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దాసరి పాండు అన్నారు.మండలకేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక మాయమాటలు చెప్పి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదన్నారు.ముఖ్యంగా రైతులు వరిధాన్యాన్ని ఐకేపీ, పీఏసీఎస్ సెంటర్లకు తీసుకువచ్చి నెల రోజులు కావొస్తున్నా కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి ర్యాకలశ్రీశైలం, మండలకమిటీ సభ్యులు ముక్కెరపున్నమ్మ, సల్లూరికుమార్, దేశెట్టి సత్యనారాయణ, నాయకులు మందరాజు, మేకలమంగ,మంజుల, నరేష్,వరమ్మ, భూలక్ష్మి, నాగరాజు, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

రజక జిల్లాసదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



రజక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం జిల్లాకన్వీనర్ వడ్డెబోయిన వెంకటేష్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చందుపట్ల, వీరవెల్లి గ్రామాల్లో వారు కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. నవంబర్ 26వ తేదీన జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవనంలో రజక వృత్తిదారుల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం రజకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రజకులపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు, సాంఘిక బహిష్కరణ ,అత్యాచారాలు అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సులో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై చర్చించి జిల్లాలో సంఘం నిర్మాణాన్ని అన్ని మండలాలకు గ్రామాలకు విస్తరించే విధంగా భవిష్యత్ ప్రణాళిక రూపొందించడం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ జిల్లా సదస్సు కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య హాజరవుతున్నారన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాల నుండి రజక వృత్తిదారులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిరికొండ ఆంజనేయులు, మరిపెల్లికిష్టయ్య, సిరికొండశ్రీశైలం, సిరికొండ దేవదాస్,సిరికొండ ధనంజయ, కే.లక్ష్మయ్య పాల్గొన్నారు.

తక్కువకాలంలో ప్రజా వ్యతిరేకత సీఎంగా రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట

దేశంలోనే అతి తక్కువ సమయంలో ఎక్కువ శాతం ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న సీఎంగా రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలువనున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్‌గౌడ్ ఆరోపించారు.బుధవారం మండలకేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు ఆ పార్టీ మండలఅధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టి సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్‌పై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు, కుమ్మరిలక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, భూక్యా శ్రీనివాస్ నాయక్, మహమ్మద్‌ఖాజా, బూర్గు రాజ శేఖరరెడ్డి, మెండు భగవాన్‌రెడ్డి, శంకర్, వనం ఆనంద్, బెడిద కృష్ణ, కిష్టయ్య, సంగం మధు, మార్కశివ, దిడ్డిసత్యనారాయణ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి

పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరిస్తాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలవ్యాప్తంగా ధరణిలో పేరుకుపోయిన భూ సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తానని తహసీల్దార్ అంజిరెడ్డి తెలిపారు.బుధవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.మండలవ్యాప్తంగా 180 వరకు ధరణి పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.పెండింగ్ సబ్మిషన్,పెండింగ్ మ్యూటేషన్, ప్రొవిటేట్ ప్రాపర్టీ,పాస్‌బుక్ డేటా కరప్షన్ , నాలుగు ఆప్షన్లలో సుమారు 150 అప్లికేషన్ దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. రిమైనింగ్ నాలా విత్‌అవుట్ పీపీపీ, ఆర్గనైజేషన్ పీపీకి, అర్బన్ ల్యాండ్ ఏపీసి దాదాపు 30 వరకు ఉంటాయని చెప్పారు. పైవన్నీ టార్గెట్ ప్రోగ్రాం లాగా కార్యాచరణ పెట్టుకుని రోజువారిగా 10 అప్లికేషన్లు తాగకుండా నెలరోజుల్లో డిస్పోస్ చేస్తామన్నారు. సమస్యలు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ కలెక్టర్ నుండి స్పష్టమైన ఆదేశాలు అందాయన్నారు.ప్రజాపాలనలో, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని పరిష్కరించబడ్డాయని, పరిష్కారం కానివి పరిశీలిస్తామన్నారు. ఆలేరు పట్టణంలో, మండలంలోని శారాజుపేట, కొలనుపాక గ్రామాలతోపాటు పలు గ్రామాలలో మరికొన్ని భూ సమస్యలు ఉన్నాయని తెలిపారు.



శ్రీ పర్రే మైసమ్మ కల్యాణ లగ్నపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక రోడ్డు శ్రీ పర్రే మైసమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా , విగ్రహ ప్రాణ ప్రతిష్ట కళ్యాణ లగ్న పత్రిక, బుధవారం పంబాల పంతులు బాల నరసింహ,రాజు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరెడ్డి, ఎలుగల మహేందర్, బిక్షపతి, యేలుగల కుమారస్వామి,యేలుగల జగన్, యేలుగల పాపయ్య ,యేలుగల శ్రీనివాస్,కొరుటూరి నరసింహులు, జల్లి నరసింహులు, ఎలుగల శివ కుమార్, ఎలుగల భూపాల్, సోమశెట్టి పవన, ఎలుగల అంజమ్మ హారిక, ఎలుగల పావని, యాదలక్ష్మి, ఎలుగల కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ట్రాక్టర్ తిరగబడి పెద్దగోని నరసింహ మృతి చెందడంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నరసింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ పూస బాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్, నాయకులు పెద్దగోని వెంకటేశం, మందడి గోపాల్‌రెడ్డి, పబ్బు మల్లేశం, గండు సత్యనారాయణ, గర్దాస్ రాఘవులు, బోదసు పెద్దిరాజు, మంటి మల్లేష్, వంగల అరవింద్, మల్లం రమేష్, మేకల నరేష్, పలుగుల మల్లేష్, పబ్బు మచ్చేందర్ తదితరులు ఉన్నారు.



జై భీమ్ యూత్ ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూపతి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబానికి జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్షుడు భూపతి కిషన్, తాళ్లపల్లి శ్రీకాంత్, భూపతి రాజ, తాటికాయలసిద్దులు, భూపతి పెద్దబాబురావు, భూపతినాగరాజు, మోత్కుపల్లి భానుచందర్ మోత్కుపల్లి నవీన్‌కుమార్, తాళ్లపల్లి సిద్దులు, తాళ్లపల్లి భరత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలపరిధిలోని వెంకటాపురంకు చెందిన కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచందర్ తన తల్లిదండ్రులు కొత్త పెద్దులు, బుచ్చమ్మల జ్ఞాపకార్థం వెంకటాపురం గ్రామంలోని మహిళలకు ఇంటింటికి మంచినీటి క్యాన్ల పంపిణీ బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీఎన్‌రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, బంధారపు లింగస్వామి, బోళ్ల సుదర్శన్, రాచకొండకృష్ణ, రంజిత్ రెడ్డి, నాగరాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులకు భరోసా ఇద్దాం

నవతెలంగాణ-భువనగిరి

ఐక్యరాజ్యసమితి 1959 నవంబర్ 20న బాలల హక్కుల ఒప్పందాన్ని ఆమోదించిన సందర్భంగా ప్రతి ఒక్కరూ బాలల హక్కులకు భరోసా ఇవ్వాలని జవహర్ బాల్‌మంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, బాలల హక్కులపరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఆవుల వినోద్‌కుమార్ కోరారు.బుధవారం జిల్లాకేంద్రంలోని గాంధీనగర్‌లోని ప్రభుత్వప్రాథమికోన్నత పాఠశాల (నెంబర్ 2 స్కూల్)లో జరిగిన ప్రపంచ బాలల హక్కుల దినోత్సవంలో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి శంకరయ్య సుధాకర్, మురళి,భానుప్రభ, విద్యార్థులు పాల్గొన్నారు.

100 ఏండ్ల సేవాదళ్ కార్యక్రమంలో మండల నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బుధవారం నిర్వహిస్తున్న అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ 100 సంవత్సరాల కార్యక్రమాన్నిలో రామన్నపేట మండలానికి చెందిన సేవాదళ్ నాయకులు పాల్గొనడానికి తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ ఒక ప్రత్యేక విభాగమని, సమాజంలో సేవా చేయడానికి సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని నాయకులకు సూచించామన్నారు.తరలివెళ్లిన వారిలో సేవాదళ్ నాయకులు మోట్ రమేష్, పల్లపురవి, మోట్‌క్రాంతి, హాజర్, జమ్మి రంజిత్ ఉన్నారు.



మహిళా దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ ఎస్.శోభారాణి ఇందిరాగాంధీ, సరస్వతి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా బాలికలకు పాటలు మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం. సుధీర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మెన్ బండారు జయశ్రీ ,దంత వైద్యురాలు డాక్టర్ అశ్లేష, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షులు కే.అరుణ దొంత సుమిత్ర, సి.వెంకమ్మ, జ్యోతి బజాజ్,జీ.ఉమాదేవి కే.వకుల, గ్రంథాలయ మహిళా ఉద్యోగులు జీ.రాజ్యలక్ష్మి, ఎస్.కావ్య, ఏ.అనిత, లక్ష్మమ్మలకు శాలువాలతో సన్మానించారు. కె.మౌనుషా గ్రంథాలయ రీడర్ పాడిన పాట అందర్ని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ మధుసూదన్‌రెడ్డి, సీహెచ్.రుకోదర్,టి.యాదగిరిస్వామి,శ్రీను పాల్గొన్నారు.



డిసెంబర్ 15,16,17 తేదీల్లో...

చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

డిసెంబర్ 15,16,17వ తేదీల్లో చౌటుప్పల్‌లోని ఎస్ఎం.రెడ్డిగార్డన్స్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లా ఏర్పడినప్పటి నుండి ప్రధాన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.బస్వాపురం రిజర్వాయర్, పిలాయిపల్లి కాల్వ, ధర్మారెడ్డిపల్లి కాల్వల విస్తరణ, మూసీ ప్రక్షాళన, పరిశ్రమల కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రజా పోరాటాలను ఉధృతం చేసేందుకు జిల్లా మహాసభలు ఉపయోగపడ్తాయని తెలిపారు.ఈ మహాసభలకు జిల్లావ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.డిసెంబర్ 15న పట్టణకేంద్రంలో 15వేలమందితో జనజాతర బహిరంగసభ కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగునర్సింహ, జిల్లా కమిటీసభ్యులు బూర్గుకృష్ణారెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, సీపీఐ(ఎం) మండలకార్యదర్శివర్గ సభ్యులు రాగీరు కిష్టయ్య, బొజ్జబాలయ్య, చీరిక సంజీవరెడ్డి, సబిత, మండలకమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, బోదాసు వెంకటేశం, దేవేందర్‌రెడ్డి, నందగిరి వసంత, చెరుకు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఇంటింటికి సీపీఐ(ఎం)ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు జరిగే ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగనర్సింహులు కోరారు.బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.నిరంతరం ప్రజాసమస్యల కోసం పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం)ను ఆదరించి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ ప్రజల సమస్యలలో ప్రత్యక్షంగా భాగస్వాములు అవుతూ సీపీఐ(ఎం) నాయకత్వం ప్రజల్లో కలిసిపోతూ ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఉద్దేశంతో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 15, 16, 17వ తేదీలలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరిపోశెట్టి, నాయకులు భీమ గాని రాములుగౌడ్, కాలేస్వామి,జోగు శ్రీనివాస్, నేలపట్లశంకర్, ఇంజలింగం, సుబ్బురు సత్యనారాయణ,బండ్రెడ్డిఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎరువులు, విత్తనాల దుకాణాల తనిఖీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి డి.మల్లేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ ఆరంభమైందన్నారు. డీలర్లు అందరూ నాణ్యమైన ప్రభుత్వంచే ఆమోదించబడిన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలన్నారు.ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్మినట్లయితే అట్టి డీలర్లపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణంలో వచ్చిన విత్తనాలకు సంబంధించిన పత్రాలను రిజిస్టర్లను, కంపెనీ ఇన్వాయిసులను తనిఖీ చేశామన్నారు. భువనగిరి మండలంలో ఇప్పటివరకు 6000 క్వింటాళ్ల వరి విత్తనాలు వచ్చాయన్నారు.ఇందులో 4800 కింటాళ్లను రైతులకు అమ్మామన్నారు.ఇంకా 2200 క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.మండలంలో డీఏపీ,యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కూడా సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.డీఏపీకి ప్రత్యామ్నాయంగా సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, కాంప్లెక్స్, ఎరువులను వాడాలని సూచించారు. నానోయూరియా, నానో డీఏపీను కూడా రైతులు వాడి రసాయన ఎరువుల ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు.



57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

నవతెలంగాణ-భువనగిరి

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జి గంగాధర్ హాజరయ్యారు.ముందుగా అదనపు కలెక్టర్ సరస్వతి చిత్రపటానికి పూలమాలలేసి జ్యోతిప్రజ్వలన గావించారు.అడిషనల్ కలెక్టర్‌ను శాలువా, మెమెంటోతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానం నేర్చుకొని వ్యవస్థను మంచి మార్గంలో పెట్టడానికి పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయించాలని అందుకు గ్రంథాలయాలని ఉపయోగించుకోవాలని చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాల పాత్ర చాలా గొప్పదని తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి టీ.మధుసూదన్‌రెడ్డి, గ్రంథాలయ అధికారి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, అక్కెనపల్లినరసింహారావు , ఆవుల వినోద్, సుతారపు వెంకటనారాయణ, అక్కినపల్లి రఘురామారావు, లైబ్రేరియన్ సిహెచ్ రుకోధర్, టి.యాదగిరిస్వామి, రాజ్యలక్ష్మి, ఉద్యోగులు అనిత, కావ్య,శ్రీను, లక్ష్మమ్మ, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ మండలకార్యదర్శి రేఖల శ్రీనివాస్ కోరారు.మండలంలోని మానాయికుంట గ్రామంలో ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు శాంతికుమార్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సీపీఐలో చేరారు.ఎడ్ల వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీహెచ్.అవిలమల్లు, టీ.సైదులు, సుందరయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | నవంబర్ 21, 2024 | www.navatelangana.com

సుతారి కుటుంబానికి రూ.లక్ష బీమా చెక్ అందజేత



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని మేడారం గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి మామిడి నాగయ్య ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నాగయ్య రామ్ కో సిమెంట్ ప్రమాద జీవిత బీమా ఇన్సూరెన్స్ కలిగి ఉన్నాడు. ఈ నేపథ్యంలో నేరేడుచర్ల స్టీల్ సిండికేట్, రామ్ కో సిమెంట్ డీలర్ గిరి ఆధ్వర్యంలో బాధితుడి కుటుంబ సభ్యులకి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నాగయ్య రామ్ కో సిమెంట్ ను వాడి నందున, సిమెంట్ వారు జీవిత బీమా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సేల్స్ ఆఫీసర్ శంకర్, టెక్నికల్ ఇంజనీర్లు బాలకృష్ణ, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఖాతాదారులు మెరుగైన సేవలు వినియోగించుకోవాలి



నవతెలంగాణ -హాలియా

ఖాతాదారుల మెరుగైన సేవలు ఉపయోగించుకోవాలని హాలియా పోచంపల్లి బ్రాంచ్ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ వి. ఎస్ కుమార్ కాసర్ల అన్నారు.సోమవారం బ్రాంచ్‌లో బ్యాంకు వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఖాతాదారుల సమావేశం లో అయన మాట్లాడుతూ బ్యాంక్ లో డిపాజిట్, లాకార్లు, రుణాలు, వంటి సదుపాయాలు వినియోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీం లు వినియోగించుకోవాలన్నారు. వివిధ రకాల డిపాజిట్ ల మీద అన్ని బ్యాంకు లకన్నా ఎక్కువ వడ్డీ రేట్లు ఉన్నాయని ఖాతాదారులు వినియోగించుకోవాలన్నారు. సమావేశం లో బ్యాంక్ ఆడిటర్ జంగయ్య సిబ్బంది మోహన చారి, రవీందర్ రెడ్డి, వెంకన్న, పవన్, శాహీన్, బాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



మునుగోడులో..



పెద్దవూరలో..

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -మునుగోడు

డిసెంబర్ 2 ,3, 4 తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించే 21వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు . బుధవారం మండల కేంద్రంలో మహాసభ విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా మూడు దఫాలుగా అందించకుండా కాలయాపన చేయడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చి అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ ప్రభుత్వం రబీ సాగు కు పెట్టుబడి సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయడం దారుణమన్నారు . వరి , పత్తి పంటను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటను కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాలో డబ్బులను జమ చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , యాస రాణి శ్రీను, ఎండి సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా 21వ మహాసభలు డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరగనున్నాయని ఆ మహాసభల జయప్రదానికి ప్రజలందరూ సహకరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం లో జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ ఎనిర్వహిస్తున్నామని 3,4 తేదీల్లో జరిగే మహాసభల్లో జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం రూపొందిస్తామని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ నాయకత్వంలోని మోడీ సర్కార్ ప్రైవేటీకరణ మతోన్మాద విధానాల్ని మరింత ముందుకు తీసుకుపోతుందని విమర్శించారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు ద్వారా దత్తం చేస్తుందని విమర్శించారు.అనేక వాగ్దానాలు చేసే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి మాటలతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. నేడు పెద్దవూర మండల కేంద్రంలో జరిగే పార్టీ ఎనిమిదో మండలం మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, నాయకులు ఎస్ కె బషీర్, దొరపల్లి మల్లయ్య, తరి రామకృష్ణ, ఎస్ కే మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : డిసెంబర్ 2,3,4, తేదీలో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభ ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో పలుచోట్ల ఫండ్ క్యాంపియన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సొరంగం మార్గం, గండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వల్ల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దివాళ తీయించాయన్నారు. డిసెంబర్ 2న 20వేల మందితో, రెండు వేల మంది హెడ్సెట్ తో, వెయ్యి మంది రెడ్ సారీస్‌తో, కోలాటాలాటలు, నృత్యం ఆటపాటలతో భారీగా ర్యాలీతో బహిరంగ సభ జరునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చండూరు మండల కార్యదర్శి జరీపోతుల ధనంజయ, మోగదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, దుబ్బాక సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : డిసెంబర్ 2 ,3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) 21వ జిల్ల మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల లోని మొలకపట్నం గ్రామంలో జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జిల్లా మహాసభ కరపత్రాలను పంపిణీ చేసి మహాసభలో విజయవంతం చేసేందుకు అవసరమైన విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బహిరంగ సభకు మహిళలు, కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, మండల కమిటీ సభ్యులు బొమ్మ గాని ఎల్లయ్య, వడ్డగాని సైదులు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు ఎలుగబోయిన లింగయ్య, రెమడాల బిక్షం,ఏలగబోయిన నాగయ్య , భారీ వెంకన్న, ఉయ్యాల వెంకన్న, చిలుకల సైదులు, దాసరి మల్లేష్, కొలిపాక వెంకన్న, పర్సనబోయిన ఎల్లయ్య, మంత్రాల మల్లారెడ్డి, బొడ్డు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం :డిసెంబర్ 2 న మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చల కాని మల్లయ్య పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో బొల్లారం యాదగిరి స్మారక భవన్లో జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.డిసెంబర్ 2.3.4 తేదీలలో నల్లగొండ జిల్లా 21వ మహాసభలు మిర్యాలగూడలో జరుగుతున్నాయన్నారు. మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మక్కా బుచ్చి రాములు, కల్లూరి లింగయ్య,సిర్పంగి అంజయ్య,దాసరి దేవ చిత్రం,బట్ట అవనిజ,చల కానీ పరమేష్, గుండ్ల పల్లి వెంకన్న, శాఖ కార్యదర్శి లు బల్లెం వెంకటయ్య,చల కాని కుమార్, కల్లూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి: డిసెంబర్ 2 న మిర్యాలగూడలో సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి పిలుపునిచ్చారు బుధవారం నార్కట్ పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2.3.4 తేదీలలో సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభలు మిర్యాలగూడలో జరుగుతున్నాయని 2వతేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, దండు రవి, బొల్లెదు సైదులు, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, దండు శంకరయ్య, వట్టిమర్తి నరసింహ,గంధం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

- మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి, జేఏసీ కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని, పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరడం లేదని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి, జెఎసి కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్‌లు అన్నారు. బుధవారం స్థానిక రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న నిర్వహించే ఉద్యమకారుల పాదయాత్ర కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 24న సూర్యాపేటలో ప్రారంభమయ్యే ఉద్యమకారుల పాదయాత్ర ఉరూరా సాగుతూ ప్రజా ప్రతినిధులకు వినతులు సమర్పిస్తూ చివరిగా భద్రచలం చేరుకొని ఉద్యమకారులను గుర్తించే సద్బుద్ధిని ప్రభుత్వానికి కల్పించాలని ఆ శ్రీరామచంద్రుడికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రకు తెలంగాణ 1969 తొలిదశ ఉద్యమకారుల పూర్తి మద్దతు ప్రకటించి సంఘీబావం తెలుపుతున్నట్లు ఆ సంఘం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కోడి సైదులు, మిర్యాల వెంకటేశ్వర్లు, కోతి మాధవి మధుసూదన్రెడ్డి, కిషన్, కె.గోపి, నరేంద్రుణి విద్యాసాగర్, యూసుఫ్, చిత్రం భద్రమ్మ, మెడెబోయిన గంగయ్య, నకిరెకంటి మైసయ్య, కట్ట రాజు, మోర శైలేందర్ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు వృథా కావు

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్



నవతెలంగాణ-తిరుమలగిరి

అమరవీరుల త్యాగాలు వృధా కావని తిరుమలగిరి మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షత జరిగిన సభలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్ అన్నారు. ఈ సభకు ముందుగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి సభలో అమరవీరులకు 2 నిముషాలు మౌనం పాటించి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సీపీఐ(ఎంఎల్) అగ్ర నాయకులు చంద్రా పుల్లారెడ్డి, ఏమ్మెల్సీ నీలం రామచంద్రయ్య.. ఆనాడు సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శిపొట్ల రామ నరసయ్య లాంటి వాళ్లను.1975 ఎమర్జెన్సీలో కాంగ్రెస్ వెంగల్ రావు గవర్నమెంట్ కాల్చి చంపిందని వందలాది మంది విప్లవకారులని పొట్టనపెట్టుకున్నదని అన్నారు. ఈ అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, అరుణోదయ జిల్లా నాయకులు తడకమళ్ళ సంజీవ, ఎస్ డి ఎల్ సి నాయకులు మొగిలి అంజయ్య, జాజుల సామేలు, బయ లింగయ్య, కందుకూరి కొండయ్య,యాదగిరి అంజయ్య, పరశురాం, నర్సయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు



నవతెలంగాణ-కోదాడ టౌన్

వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 30, డిసెంబర్ 1న జరిగే ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఏఎల్) 2వ రాష్ట్ర మహాసభలలో కోదాడ నుండి అధిక సంఖ్యలో లాయర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావులు కోరారు. బుధవారం కోదాడ కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో లాయర్ల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐఎఎల్ కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ మహాసభల్లో కోదాడ బార్ అసోసియేషన్ నుండి అధిక సంఖ్యలో లాయర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర రావు, పాలేటి నాగేశ్వర రావు, ఉసిరికాయల రవికుమార్, సంఘం జిల్లా బాధ్యులు దొడ్డ శ్రీధర్, గోవర్ధన్, కోదాడ కమిటీ ఉపాధ్యక్షుడు కోడూరు వెంకటేశ్వర రావు, తాటి మురళీ, ప్రధాన కార్యదర్శి సెగ్గెమ్ వెంకటాచలం, సహాయ కార్యదర్శి ఆవుల మల్లికార్జున రావు, కోశాధికారి పెద్దబ్బాయి, కార్యవర్గ సభ్యులు సామా నవీన్, కానుగ మురళీ, సుల్తాన్ నాగరాజు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద ఈ నెల 25న రవీంద్రభారతిలో జరిగే బీసీల సమరభేరి సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన బీసీలు రాజ్యాధికారం సాధించడంలో పూర్తిగా విఫలం అయిందని తెలిపారు. దేశానికి బీసీ ప్రధానమంత్రి ఉండి కూడా బీసీలకు న్యాయం జరగపోవడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమరభేరి సభను బీసీ మేధావులు, యువకులు, విద్యార్థులు, కవులు, కళాకారులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జన సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తగుల జనార్ధన్ , కొల కర్ణాకర్, పో లోజు మహేశ్ చారి, పరాల సాయి కుమార్ యాదవ్, రమేష్ కుమార్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కళాయాత్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలి



అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కళాయాత్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ద్వారా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారాన్ని కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం పై బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుండి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ,ఆర్డీవోలు, జడ్పి సీఈఓ, డిపిఓ ,మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు 2 మేజర్ గ్రామపంచాయతీలు, మండల కేంద్రంలో కార్యక్రమాలను ఇస్తున్నారని, జిల్లాలో 2 బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న 33 మండలాలు, మున్సిపాలిటీలు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంతో సహా కవర్ చేసే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగింద,ని ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు, షెడ్యూల్ అధికారులు అందరికీ ముందే పంపించాడమే కాకుండా, జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రజాపాలన కళాయాత్ర ప్రచార రథాలకు జెండా ఊపి ప్రారంభించిన విషయమే తెలిసిందనని అన్నారు. కళాకారులు ప్రదర్శన ఇచ్చేందుకు చక్కని వేదికను గుర్తించాలని, రాత్రి సమయంలో మండల కేంద్రంలో ఇచ్చే కార్యక్రమానికి సరి అయిన విధంగా లైట్లు ,ఇతర ఏర్పాట్లుచేయాలని, కళాకారులకు అవసరమైన వసతిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిపీఆర్ ఓ యు.వెంకటేశ్వర్లు, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి పాల్గొన్నారు.

వరి ధాన్యానికి అందించే రూ.500 బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా వ్యవసాయ అధికారి డి.గోపాల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మ వద్దని, రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున అందిస్తున్న బోనస్సును, ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ ఐకేపీ సెంటర్లలో విక్రయించి పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి డి.గోపాల్ అన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలును ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నధాన్యానికి సైతం బోనస్ వర్తిస్తుందన్నారు. ధాన్యం కలాల వద్ద ఎండబోసుకోవాలని సూచించారు. తేమ శాతం పడి 17 శాతానికి మించకుండా, తాలు,ఇతర మట్టిపిల్లలు లేకుండా, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు.దొడ్డు రకాలకు 10 సెంటర్లు మండలంలో ఏర్పాటు చేశామన్నారు. వారంలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధగాని శ్రీనివాస్, మార్కెట్ సెక్రెటరీ పద్మజ, ఏఈఓ శివ, మార్కెట్ సిబ్బంది ఆంజనేయులు, సలీం రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెరుగుతున్న పర్యాటకం

- సందర్శిస్తున్న చారిత్రక ప్రదేశాలు...ఆధ్యాత్మిక కేంద్రాలు

నవతెలంగాణ-భువనగిరి

చారిత్రక నేపథ్యం తెలుసుకోవాలన్న.....ఆధ్యాత్మిక కేంద్రాలను ..... చూడాలన్న యాదాద్రి భువనగిరి జిల్లాకు రావాల్సిందే. ప్రస్తుతం నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు పర్యాటకం ప్రదేశాలను చూడడానికి ప్రజలు ఆసక్తి చూపుతారు. ప్రస్తుతం సెలవులు, వారాంతపు రోజులు వస్తే యాదాద్రి భువనగిరి జిల్లా పర్యాటకుల సంఖ్య వేలలో వస్తున్నారు. జిల్లాలో నలుమూలల ఇలాంటి పర్యాటకకేంద్రాలు అడుగడుగునా కనబడుతున్నాయి.రోడ్డు, రైలు మార్గాలు



అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం ఆ వైపు ఆలోచన ప్రారంభిస్తున్నాయి.సెలవురోజుల్లో బీబీనగర్ మండలం గూడూరు వద్ద ఉన్న టోల్‌గేట్ వద్ద ఉన్న వాహనాల రద్దీ చూస్తే పర్యాటకుల రద్దీని చూసి ఆశ్చర్యపోతాం.ఆధునికత రుచులు గ్రామీణస్థానిక రుచులను ఆస్వాదించాలనుకుంటే యాదాద్రి భువనగిరి జిల్లానే ది బెస్ట్ హాలిడేస్ స్పాట్.హైదరాబాద్ నుండి లేక వరంగల్ నుండి యాదాద్రి కి వచ్చే మార్గంలో హెూటల్స్ ఏర్పాటు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.రుచికరమైన వంటకాలు, అన్ని ప్రాంతాల ఆహార అలవాట్ల పదార్థాలను అందుబాటులోకి తెస్తున్నాయి.అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నాయి. ప్రస్తుతం పెద్ద, చిన్న ఇలా అందరిని వీకెండ్స్ సెలవును అవే ఆక్యుపై చేస్తున్నాయి...

గ్రామీణ పర్యాటకం. ...

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆధ్యాత్మిక చారిత్రక నైపథ్య పర్యాటకకేంద్రాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం దినదిన అభివృద్ధి చెందుతున్నాయి.అందులో భాగంగానే ఫామ్‌స్టేలు పుట్టుకొస్తున్నాయి.హైదరాబాద్‌కు ఈ జిల్లా దగ్గరగా ఉండడం, ఒకటి లేక రెండు రోజుల్లో ఈ పర్యాటకకేంద్రాలను చూడొచ్చు.రవాణా, రోడ్డు, రైలుమార్గాలు అందుబాటులో ఉన్నాయి.రోబోటిక్ లైఫ్‌స్టైల్ వద్దనుకొని ఈ గ్రామీణప్రాంతాలకు వస్తున్నారు. నిరాడంబరం జీవనశైలిని అనుసరిస్తున్న వాళ్లు గ్రామీణసంస్కృతిని తెలుసుకోవాలనుకునే వాళ్ళు ప్రకృతిని ఆరాధించేవారు, గ్రామీణ పర్యటనకు సంబంధించి సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు.

రాచరిక ఖిల్లా...

రాచరిక వ్యవస్థకు చిహ్నాలుగా జిల్లాలో భువనగిరి కోట, రాజాపేట కోట, సంస్థాన్‌నారాయణపురం కోటలు కనబడతాయి. భువనగిరి కోటను 11వ శతాబ్దంలో త్రిభువనమల్లు విక్రమ్ ఆదిత్య నిర్మించినట్లు చరిత్ర తెలుపుతుంది.భువనగిరి కోటను చూడడానికి వేలాది మంది వస్తున్నారు. 500 అడుగులఎత్తులో 40 ఎకరాలలో విస్తరించిన ఈ గుట్ట సుందరంగా కనబడుతుంది.కోటపైకి వెళ్లడానికి సోపానాలు, గుర్రపుశాలలు, ఆయుధశాలలు, మండపాలు, తామరపువ్వులతో కోనేర్లు కనబడతాయి.కోటపైకి వెళ్లడానికి ముందు సోపానాల వద్ద ఇటీవల కాలంలో నాటిరాజు సర్వాయి పాపన్న విగ్రహాన్ని తవ్వకాలలో బయటపడ్డ కాలభైరవ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

పర్వతారోహణ శిక్షణాకేంద్రం

భువనగిరి ఏకశిల వద్ద పర్వతారోహణ శిక్షణా కేంద్రం.(రాక్ క్లైమ్బింగ్ మౌంటెనింగ్ ట్రైనింగ్) వద్ద ఏర్పాటు చేశారు. ట్రేకింగ్ ఇష్టపడే వాళ్ళు శిక్షణ తీసుకుంటున్నారు.ఇక్కడ శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు దేశ, విదేశాలలో అత్యంత ఎత్తైన శిఖరాలను అధిరోహించి రికార్డు సృష్టిస్తున్నారు.

భువనగిరి ఫోర్ట్ పైకి రోప్ వే

అత్యంత సుందరంగా ఉండే ఏకశిలా భువనగిరి ఖిల్లా. ప్రతిరోజు విద్యార్థులు పర్యాటకులు ఈ కోటకు వస్తున్నారు. వీకెండ్స్,సెలవుదినాల్లో రద్దీ రోజురోజుకు పెరుగుతుంది రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల సమయంతో భువనగిరి కోటపైకి రోప్ వే పనులు వేగమంతమయ్యాయి.రోప్‌వేతో పాటు కోటపైన ఉండడానికి గదులు, ఇతర సౌకర్యాలు కల్పించనున్నారు.సౌండ్ అండ్ లైట్ లేజర్ షో ఏర్పాటు చేయడంతో పాటు టూరిజం సెంటర్‌గా మార్చనున్నారు.భువనగిరి



పట్టణం శివారులో నూతనంగా స్వర్ణగిరి దేవాలయం, భువనగిరి మండలం యాదగిరిగుట్టకు వెళ్లే మార్గంలో వడాయిగూడెం వద్ద పురాణాల చరిత్రలతో సురేంద్రపురిని ఏర్పాటు చేశారు.రాయగిరి చెరువు వద్ద మినీ శిల్పారామం ఏర్పాటు చేశారు ఆదేవిధంగా భువనగిరి, రాయగిరి చెరువులను ట్యాంకుబండ్ మాదిరిగా సుందరంగా తీర్చిదిద్దారు. భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రాజెక్టుకు పర్యాటకులు వస్తున్నారు

పురాతన శిల్ప సంపద

తెలంగాణ నేలపై చారిత్రక ఆనవాలు అనేక కట్టడాలు ఉన్నాయి.అందులో కొలనుపాక ఒకటి. ఆలేరు నియోజకవర్గంలోని కొలనుపాక దేశ విదేశాలలో పేరుగాంచింది. కొలనుపాకలో నాల్గవ శతాబ్దానికి ముందే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జైనమందిరం ఉంది.ఇక్కడ జైనమతం ప్రభలంగా ఉండేది. ప్రధాన ఆలయానికి 20 మంది తీర్థంకుల విగ్రహాలు ఉంటాయి.స్వామి మహవీర్ విగ్రహం అత్యంతసుందరంగా తీర్చిదిద్దారు. సిమందర్ స్వామి, మాత పద్మావతి విగ్రహాలు ఉంటాయి. 8వ శతాబ్దంలో నిర్మించిన సోమేశ్వరాలయం చాలా ప్రసిద్ధి కొలను అంటే సరస్సు పాక అంటే గుడిసె అని అర్థం. ఇక్కడ తవ్వకాలలో బయటపడ్డ అనేక రాతి విగ్రహాలు బౌద్ధ, జైన, వైష్ణవ, శైవ మతాలకు సంబంధించిన విగ్రహాలు కనబడతాయి. నేటికీ గుర్రపు బగ్గీలు కనబడతాయి. సోమేశ్వర వైష్ణవాలయాలు ఉన్నాయి.సోమేశ్వరాలయానికి వీరశైవ మతస్తులు ఈ దేశంలో ఎక్కడ ఉన్న ఒక్కసారైనా దర్శనం చేసుకుంటారు. ముఖ్యంగా కర్ణాటక నుండి ఈ ప్రాంతానికి వస్తుంటారు. దేశంలోని జైన మతస్తులు తమ జీవిత కాలంలో ఒక్కసారైనా కొలనుపాకకు వచ్చి తీరుతారు. శ్వేతాంబర్లు కాలినడకన సుదూర ప్రాంతాల నుండి ఇక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ప్రకృతి అందాలు ...చరిత్రకు ఆనవాలు...

కాకతీయ సామ్రాజ్య సామంత రాజులుగా ఉన్న రేచర్ల వంశస్తుల పాలనకేంద్రం రాచకొండ శత్రుదుర్వేదంగా నిర్మించిన ఈ కోటకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది కోట ప్రవేశదరం గంభీరంగా కనబడుతుంది కోటపైకి చేరుకోకముందే ఒక దేవాలయం, బావి ఉంటుంది కోటపైకి వెళ్లాలంటే ఐదు నుంచి ఆరు ద్వారా వస్తాయి. కల్యాణమండపాలు, రాజప్రసాదాలు, జలాశయాలు కోటలో కనబడతాయి రాచకొండ గుట్టపై నుంచి చూస్తే ప్రకృతి అందాలు అబ్బురపరుస్తాయి. చిట్ అడుగులు పంటలు గ్రామాలు పచ్చదనంతో కనబడతాయి. శత్రుదుర్వేదమైన కోట రాచరిక రాజులకు నిలవమైన రాచకొండను పోలీసులు ఈ ప్రాంతం పేరుని రాచకొండ పరిధిని ఏర్పాటు చేసుకున్నారు.యాదగిరిగుట్ట తెలంగాణలో ఆధ్యాత్మిక కేంద్రానికి తలమానికం యాదగిరిగుట్ట ప్రస్తుతం నూతన నిర్మాణ కట్టడాలతో శిలా సంపదతో మనకు కనబడతాయి. ప్రతిరోజు సుమారు 5000 నుండి 10000 మంది యాత్రికులు వస్తుంటారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి, ఐదు వేరువేరు రూపాల్లో జ్వాలా నరసింహ, గండభేరుండ, శ్రీ యోగానంద, శ్రీ ఉగ్రనరసింహ, శ్రీ లక్ష్మీనరసింహ రాత్రి శిల్పాలు కనబడతాయి. 5వ శతాబ్దంలో విజయనగర రాజు శ్రీకృష్ణదేవరాయలు తన ఆత్మకథలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయప్రతిష్ఠను పేర్కొన్నట్టు చారిత్రకారులు తెలుపుతారు. యాదగిరిగుట్టకు సమీపంలో ఉద్యానవనాలను. అటవీ శాఖ అధికారులు అభయ అరణ్యం పేరుతో ఉద్యానవనాలను ఏర్పాటు చేశారు.వీటితోపావస్తున్నారు మండలం మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి, సుంకిశాల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, పోచంపల్లిలో చేనేత వస్త్రాలు, రాజపేట కోట, చూడడానికి పర్యాటకులు వస్తున్నారు.



రిసార్ట్స్, ఫామ్‌స్టేలు...

పర్యాటక, ఆధ్యాత్మిక, చారిత్రాత్మక కేంద్రాలను చూడడానికి వచ్చే పర్యాటకులు, యాత్రికులు నేటి ఆధునిక ప్రపంచంలో రిసార్ట్‌లలో ఫామ్ స్టేలు తమ కుటుంబాలతో గడపడానికి ఆసక్తి చూపుతున్నారు. యాదాద్రి భువనగిరికి జిల్లాకు వచ్చే బీబీనగర్ మండలం కెపాల్ నుండి జిల్లావ్యాప్తంగా భువనగిరి , యాదగిరిగుట్ట, ఆలేరు, పోచంపల్లి, రామన్నపేట, వలిగొండ మారుమూల ప్రాంతాలలో రీసార్ట్స్, ఫామ్‌స్టేలు పెద్ద ఎత్తున ఉన్నాయి. గ్రామీణ ప్రాంత నిర్మాణాలు, వాటర్‌ఫౌంటెన్లు, స్విమ్మింగ్‌పూల్, రెయిన్‌డాన్స్, పూలవనాలను, సిస్టం, శుభకార్యాలకు మినీ హాల్స్, స్టార్‌హోటల్‌లో మాదిరిగా గదులను అందుబాటులో ఉంటున్నాయి.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీపార్కులో ఈ నెల 29న జరిగే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మండలం నుంచి సుమారు 200 మంది ప్రజలు పాల్గొంటున్నారని మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇట్టమల్ల ఏసోబు, కలగాని సోమయ్య, పారేపల్లి వెంకట్రావు, బచ్చల కూర రామ్ చరణ్, వినోద్, సులేమాన్, పల్లేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గట్టిగుండ్ల వెంకన్న జన్మదినం సందర్భంగా బుధవారం నార్కట్ పల్లిలో ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపాశారు.ఈ కార్యక్రమంలో ఏపి లింగోటం గ్రామ తాజా మాజీ సర్పంచ్ నూకల శంకర్ , టీడీపీ మండల అధ్యక్షులు బందారపు శివరాం ప్రసాద్ , గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు నాగరాజు , యాదవ్ సంఘం చైర్మెన్ పల్లగొర్ల లింగయ్య పాల్గొన్నారు.



ధరణి, మీ సేవలో పెండింగ్‌లో దరఖాస్తులు లేకుండా చూడాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ధరణి, మీసేవ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని,రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.బుధవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని , భువనగిరి టౌన్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ధరణిపై ఉన్న సమస్యలను తహసీల్దార్‌తో సమీక్షించారు.ధరణి, మీసేవలో, ఎల్ఆర్ఎస్ పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఆదాయం, కుల ధ్రువీకరణ, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ వంటి ధృవపత్రాలు పెండింగ్ లేకుండా ప్రజలకు సకాలంలో అందజేయాలన్నారు.అనంతరం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు చదువు పై ఆసక్తి పెంపొదించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.10వ తరగతి చదువుతున్న విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం సబ్జెక్టు పై విద్యార్థిని ప్రశ్నించగా విద్యార్థి మనోజ్ సరైన సమాధానం చెప్పడం పట్ల అభినందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పష్టంగా, అర్థం అయ్యేలా కలెక్టర్ బోధించడం జరిగింది. చదువులో వెనుకబాటు ఉన్న పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. "జిటల్ తరగతులు బాగా ఉన్నాయని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు .ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విద్యనభ్యసించాలన్నారు.జిల్లాలో ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు .అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలుకేంద్రాల వద్ద ఉన్న రైతులను ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.ఎట్టిపరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా దళారులను ఆశ్రయించి తక్కువధరకు ధాన్యం కొనుగోలు చేయొద్దన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమఅధికారులతో కలెక్టర్ హనుమంతరావు ఉదయం టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నిరకముల వసతిగృహాలను, రెసిడెన్సియల్ పాఠశాలలను ఈ వారం నుండి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అందరు సంక్షేమ అధికారులు తమ తమ వసతి గృహాలలో, రెసిడెన్సియల్ పాఠశాలలో పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత, కిచెన్‌గార్డెన్లను పెంపొందించాలని ఆదేశించారు.ఈ సంవత్సరం జిల్లాలో 10వ. తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.వసతి గృహసంక్షేమాధికారులు ఇన్చార్జిలనెపంలో తమ భాద్యతలను తప్పించుకోలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వారంలో వసతి గృహాలలో రాత్రి నిద్రచేస్తానని, అందరు ప్రత్యేక అధికారులతో అకస్మాతుగా చేయిస్తానని,ఆ సమయంలో పైవిషయాలపై సమగ్రమైన దృష్టి సారిస్తామని చెప్పారు.ఈ కాన్ఫరెన్స్‌లో లో జిల్లా సంక్షేమ శాఖాధికారులు, రెసిడెన్సియల్ పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్లు అందరు పాల్గొన్న వారి వారి శాఖల ద్వార తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్‌కు వివరించారు.కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని చెప్పారు.

పత్రిక స్వేచ్ఛను జర్నలిస్టుగా కాపాడుకోవాలి

- ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



సమాజంలో పత్రికా స్వేచ్ఛను కాపాడడంతోపటు జర్నలిస్టుగా తమ స్వేచ్ఛను తమ గౌరవాన్ని కాపాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు సాయి వృద్ధాశ్రమం సహకారంతో వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మెన్ అశోక్ ట్రస్ట్ సభ్యులు నూతనంగా నిర్మించిన భవనాన్ని,గోషాలను సందర్శించి ఆశ్రమంలో ఉన్న వసతులను పరిశీలించి ఆశ్రమానికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు.ఇలాంటి ఆశ్రమం నడుపుతున్నందుకు సాయి యాదాద్రి సేవా సంస్థ డి.అశోక్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు జీవిత బీమా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసంబంధాలు బలహీన పడుతున్న దశలో రిటైర్డ్ ఉద్యోగులు ఇటువంటి ఆశ్రమాన్ని నిర్వహించడం చాలా శుభపరిణామాలని కొనియాడారు.అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసి మాట్లాడుతూ సమాజంలో పత్రికా స్వేచ్ఛను కాపాడడంతోపాటు జర్నలిస్టుగా తమ స్వేచ్ఛను తమ గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు.1975 సంవత్సరంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన సమయంలో పత్రికలపై కఠిన నిర్ణయాలు ఉండేటివని వివరించారు.రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న పరిస్థితులలో పత్రిక,ఎలక్ట్రానిక్ మీడియాను మూడు వర్గాలుగా విభజించి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్స్, ఇండ్లస్థలాలు కేటాయించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులుగా వాస్తవాలను గ్రహించి ప్రజలకు ఉపయోగపడే విధంగా కథనా రూపంలో వార్తలుగా రాయాలని సూచించారు.గత కాలంలో జర్నలిస్టు అంటే సమాజంలో గౌరవంగా ఉండేదన్నారు. కొన్ని సోషల్ మీడియా యూట్యూబ్ చానళ్లకు అక్రిడేషన్లు ఇద్దామా లేదా అనే డైలమాలో ఉందని చెప్పారు.మనందరం వర్కింగ్ జర్నలిస్టుగా కలిసికట్టుగా పనిచేస్తే సాధించినది ఏదీ లేదని పేర్కొన్నారు.చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డికి శాలువాతో సన్మానించి మెమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమానికి ఐజేయూ యాదాద్రిభువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దోనూరి రాంరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డిరాజు,ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు విరాసత్ అలీ,ఐజేయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు పల్లె శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామలింగం, మండలంలోని విలేకర్లు పాల్గొన్నారు.

ప్రతి మహిళకూ రూ. 2500 ఇవ్వాలి



- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ -క్లాక్ టవర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న నిర్ణయాన్ని అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇచ్చిందని కానీ అవి అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. మహిళలు ఏకమై తిరగబడితే ప్రభుత్వాలు గాల్లో కొట్టుకుపోతాయన్నారు. ప్రజలు తిరగబడక ముందే వాగ్దానాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దగ్గర ప్రభుత్వ అధికారులు గాలికొదిలేసారని ఏ ఒక్కరూ ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. జిల్లా అధికారులకు నుండి మండల స్థాయి అధికారుల వరకు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. ఎక్కడ ప్రభుత్వ అధికారులు బాధ్యతగా వ్యవహరించడం లేదని దీనివల్ల ప్రజా పాలన స్తంభించిపోతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక వనరును మద్యమే మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుందని ఎక్కడ చూసినా గల్లి గల్లికి బెల్ట్ షాపులు వెలిశాయని మద్యం ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, లైంగికదాడులు, హత్యలకు కారణం మద్యమేనని అన్నారు. ప్రభుత్వం నేటికి రేషన్ కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా లేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ చనబోయిన నాగమణి, భూతం అరుణకుమారి, తుమ్మల పద్మ, కారంపూడి ధనలక్ష్మి, మహమ్మద్ సుల్తానా, దామెర లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు అరుణ, ఉమా రాణి, కౌసల్య ,జంజిరాల ఉమా, భిక్త పద్మ పార్వతమ్మ చనబోయిన సైదమ్మ తదితరులు పాల్గొన్నారు..



వైభవంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ఠాపన

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్యం, శ్రీ యంత్ర, శ్రీ చక్ర ధ్వజ ప్రతిష్ట, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట, జీవన్యాస, మహా పూర్ణాహుతి, ఆచార్య పూజ, అగ్నిప్రదక్షిణ దృష్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ , వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి తదితరులు వేరువేరుగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బ్రహ్మదేవర లక్ష్మయ్య సువర్ణ, బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, వీర్లపాటి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గర్రె రామ్మూర్తి వెంకటలక్ష్మి, బ్రహ్మదేవర విశ్వనాథం అరుణ, గర్రె వెంకన్న, శ్రీనివాస్, వీర్లపాటి రాంబాబు, బ్రహ్మదేవర నరసింహారావు, వీర్లపాటి కృష్ణ, గర్రె మురళీమోహన్, బ్రహ్మదేవర రమేష్, రామకృష్ణ, పోతుగంటి రామ్మూర్తి ,సోమా అశోక్, వీర్లపాటి జానయ్య, వీర్లపాటి లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు.

జిల్లపల్లి శివయ్య మృతి తీరని లోటు

నవతెలంగాణ- క్లాక్‌టవర్



సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు, నల్గొండ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జిల్లపల్లి శివయ్య మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం నల్గొండ మండలం కొత్తపల్లి గ్రామంలో శివయ్య మృతదేహం పై ఎర్రజెండా కప్పి పూలమాలంకరణ చేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివయ్య అనేక సంవత్సరాలుగా పార్టీకి సేవలందించారన్నారు. గ్రామంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, బొల్లు రవీందర్ కుమార్ ఉన్నారు.

డిసెంబర్ 2న సీపీఐ(ఎం) బహిరంగ సభ జయప్రదం చేయండి

నవతెలంగాణ- క్లాక్ టవర్



డిసెంబర్ 2న మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్యం బిక్షం పిలుపునిచ్చారు .బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో నర్రా రాఘవరెడ్డి భవన్లో ఆ పార్టీ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 2.3.4 తేదీలలో సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభలు మిర్యాలగూడలో జరుగుతున్నాయని రెండో తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని దానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని తెలిపారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్ ,గండమళ్ళ రాములు, ఆకిటి లింగయ్య, జంజీరాల సైదులు ,పోకల శశిధర్ ,మంత్రాల మంగమ్మ, చెనగోని వెంకన్న ,జంజీరాల ఉమా, మాలే భార్గవి, మాలి అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిక కరుణాకర్ రెడ్డిలు అన్నారు. ఈ నెల 26న తలపెట్టిన నిరసన కరపత్రాలను బుధవారం విడుదల చేసి మాట్లాడారు. ఆయా సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26న అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,యరగాని గురువయ్య, ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్, మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, చింతకాయల రాము, సయ్యద్ ముస్తాఫా, చప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, కత్తుల రవిందర్, శ్రీనివాస్, కందుల వెంకన్న, మద్దం నాగేందర్, జాన్ సైదా, శీలం వీరయ్య, సతీష్ పాల్గొన్నారు.

పెన్ పహాడ్ ఎస్ఐగా కే.గోపికృష్ణ

నవతెలంగాణ-పెన్ పహాడ్



పెన్‌పహాడ్ ఎస్ఐగా కె.గోపికృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రత పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు. అయితే గోపికృష్ణ నకిరేకల్ స్టేషన్ నుండి సూర్యాపేట టూ టౌన్ స్టేషన్ నుండి పెన్ పహాడ్ స్టేషన్ కు బదిలీపై రాగా గతంలో ఎస్ఐగా పనిచేసిన పెరిక రవీందర్ సూర్యాపేట సిసిఎస్‌కు బదిలీపై వెళ్ళగా హెడ్ కానిస్టేబుల్ యాదగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా కొనసాగారు.

సంబరాలు సరే...హామీల అమలేది?

నవతెలంగాణ-మోత్కూర్

ఇచ్చిన హామీలతో పాటు, అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోత్కూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పదకొండు నెలలుగా ప్రజలు రేషన్ కార్డులకోస , పెంచిన పెన్షన్ కోసం వృద్దులు, రైతు భరోసా కోసం రైతులు, ఇందిరమ్మ ఇండ్లకోసం గూడు లేని పేదలు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారని తెలిపారు.ఇవేవి ఇవ్వకుండా ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుంటే ప్రజలు ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. .ఈ నెల 5, 6వ తేదీల నుండి దరఖాస్తులు స్వీకరించి గ్రామ సభల్లో లబ్దిదారులను ఎంపిక చేస్తామని ప్రకటనలతో మభ్యపెడుతూ, కాలయాపన చేస్తూ, పేదలను మనోవేదనకు గురిచేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసునూరి చంద్రారెడ్డి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి పాల్గొన్నారు.

రజక ఫిషర్మెన్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల కేంద్రానికి చెందిన పూసపల్లి శ్రీనివాస్ జిల్లా రజక ఫిషర్మెన్ సొసైటీ అధ్యక్షునిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర రజక ఫిషర్మెన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆమనగంటి సైదులు చేతుల మీదుగా బుధవారం నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా పూసపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జీవో.33 ప్రకారం రజకులకు చెరువులు ఇవ్వాలని, సంఘం బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని, తన ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఆమనగంటి సైదులు, ప్రధాన కార్యదర్శి పోనుగంటి నర్సయ్య, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలనే విక్రయించాలి

- జేడీఏ శ్రవణ్‌కుమార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులకు ఎరువుల డీలర్లు, రిటైల్ వ్యాపారులు నాణ్యమైన ఎరువులను, విత్తనాలను మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారిశ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలోని రైతువేదికలో ఎరువుల విత్తనాల డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎరువులు, విత్తనాలనుకొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పకుండా రశీదు ఇవ్వాలని, రశీదుపై రైతుల సంతకాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఆ బిల్లులు పంట పండించే వరకు దాచి ఉంచాలనితెలిపారు. రైతులు విక్రయించిన విత్తనాలు నాసిరకమైనవి, ఇతర ఇబ్బందులు ఉంటే సంబంధిత వ్యాపారిపై బిల్లు ఉండడం వల్ల చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. జిల్లాలో ఈ యాసంగిలో 5.25లక్షల ఎకరాల్లో వరిసాగు అవుతుందని అన్నారు. డీఏపీ ధరలు పెరిగాయనేది అవాస్తవమన్నారు. డీఏపీకి బదులుగా నూట్‌ఎరువులైన నత్రజని, భాస్వరం, పొటాష్‌లను రైతులు వాడినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వస్తాయన్నారు. జిల్లాలో 26,700 మెట్రిక్ టన్నుల యూరియా, 1700మెట్రిక్ టన్నుల డీఏపీ, 2300 మెట్రిక్ టన్నుల పొటాష్, 1400 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 1700 మెట్రిక్ టన్నుల సూపర్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కొరతలేదని తెలిపారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. వానాకాలం సీజన్‌లో పొలాలు కోసిన రైతులు వరికొయ్యలనుతగులబెట్టవద్దని, దీనవల్ల భూమిలో మేలు చేసే పోషకాలు నశిస్తాయన్నారు. ఈ సమావేశంలో ఏడీఏ దేవ్‌సింగ్, ఏవోలు సైదానాయక్, రుషేంద్రమణి, సరిత, శివరాంకుమార్,ఉమారాణి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయట్లేదని రైతుల ఆందోళన

నవతెలంగాణ-కోదాడ రూరల్



అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండ సమీపంలో ఉన్న పద్మాలయ వెంకటేశ్వర రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలు చేయట్లేదంటూ బుధవారం రైతులు ఆందోళన చేశారు. రైతులు అంకిరెడ్డి శ్రీను, రైతు, ఏలూరి కృష్ణ, సీతా వీరయ్య, మోతే మండలం అన్నారిగూడెంలోనీ దున్నపోతుల రామనర్సమ్మ, రెడ్డిమల్ల పులమ్మ, అరవపల్లి గణేష్ ఐకెపి సెంటర్ నుండి నుండి 752 బస్తాలు ఐకెపి సెంటర్ నుండి తీసుకువచ్చినారు. 19 తారీకు మంగళవారం రాత్రి 10 గంటలకు తీసుకువచ్చినా ఇంతవరకు అన్లోడ్ చేయలేదు. విషయం తెలుసుకొని వచ్చిన విలేకరులను మీరు ఎందుకు వచ్చారు మీకేం పని అంటూ మీల్లు యాజమాన్యం దుర్భాషలాడారు. మీకేం పని మీరు ఎందుకు వస్తారు మీపై దాడులకు దిగుతాం అంటూ హెచ్చరిస్తున్నారు. మీరు అర్జెంటుగా లారీ తీసి బయట పెట్టండి అంటూ తమని భయభ్రాంతులకు మిల్లు యాజమాన్యం గురి చేసిందని తెలిపారు. విలేకర్లనే లెక్క చేయడం లేదు తమ పరిస్థితి ఏంటి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

హోటల్, రెస్టారెంట్‌లలో ఫుడ్ ఇన్ స్పెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలో ఉన్న హోటల్‌లో రెస్టారెంట్‌లో ఫుడ్ ఇన్స్పెక్టర్ రాయపూడి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోనీ కొమరబండ బైపాస్‌లో వద్ద ఉన్న మిడ్ల్యాండ్ హోటల్లో తనిఖీ చేయగా గడువు తేదీ అయిపోయిన కారం, పసుపు వాడుతున్నారని వాటిని సీజ్ చేసి శాంపిల్స్‌ని తీసుకువెళ్లారు. అదేవిధంగా ఎవరైనా కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువ గల మిస్ బ్రాండెడ్ పిండి వంటలను, పలు అనుమానిత శాంపిల్లను సేకరించి పరీక్షనిమిత్తం తరలించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నందుకు గాను వారికి నోటీసులు జారీ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో తయారీ నిర్వహించడం, అధిక మోతాదులో రసాయన రంగులను వాడడం, ఎక్సైర్ కలర్ స్పేస్ టాపింగ్ క్రీమ్స్, మిల్కీ మిస్టర్ క్రీమ్, ఆహార పదార్థాలను గుర్తించి వాటిని ఫుడ్ సేఫ్టీ యాక్ట్ చట్టానికి విరుద్ధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నందుకు గాను నోటీసులు జారీచేసినట్టు తెలిపారు. నిబంధనలుపాటించని, అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నైపుణ్యాలు, స్పృహ కల్గిన యువతకు అత్యుత్తమ అవకాశాలు

- ఎంజీయూ ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ ను ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాలు, సామాజిక అంశాల సునిశిత పరిశీలన , స్పృహ కలిగి సవాళ్లను సావకాశాలుగా స్వీకరించే యువతకు విశ్వవ్యాప్తంగా అత్యుత్తమ అవకాశాలు ఎదురుచూస్తున్నాయన్నారు. సెమినార్ హాల్, ఆర్ట్స్ బ్లాక్ వేదికగా నిర్మాన్, హైదరాబాద్ సంస్థ వారి సహకారంతో తలపెట్టిన కార్యక్రమానికి 600 మంది అభ్యర్థులు హాజరైనట్లు 250 మందికి ఉద్యోగం రానున్నట్లు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమానికి సందీప్ ప్లేస్మెంట్ డైరెక్టర్, హిమబిందు, చందర్ హాజరయ్యారు. కాగ్నిజెంట్ టెక్ మహేంద్ర, విప్రో ఇన్ఫోసిస్, రేడియంట్, హెటేరోడ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరికొన్ని సంస్థలు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో ఐటి, నాన్ ఐటీ సంస్థలు, బ్యాంకింగ్, ఫార్మసీ కంపెనీ లు మొత్తం 31 కంపెనీ లుపల్గొన్నాయి. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని, ప్లేసెమెంట్ సెల్ డైరెక్టర్.డాక్టర్ వై .ప్రశాంతి సూచించారు.

వసతి గృహాల సక్రమ నిర్వహణలో విద్యార్థుల సహకారం అవసరం

.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లోని వసతి గృహాలలో శుభ్రత ప్రమాణాలు, నాణ్యమైన భోజన సదుపాయాల నిర్వహణలో విద్యార్థుల సహకారం అవసరం అని ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. హాస్టల్స్ మెస్ సెక్రటరీలు , డైరెక్టర్ వార్డెన్ లతో నిర్వహించిన కార్యక్రమంలో వసతి గృహాల్లోని సదుపాయాలు , అవసరాలు , నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం పై చర్చించారు. విద్యార్థుల భాగస్వామ్యంతో మెస్సులు నిర్వహిస్తున్న దృష్ట్యా సఖ్యతతో పరస్పర సహకారంతో నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి హాస్టల్స్ డైరెక్టర్ డా దోమల రమేష్, వార్డెన్లు నీలకంఠం శేఖర్, ఆనంద్, ఆదిరెడ్డి, , నవీన్, లోకేష్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాలకు కట్టంగూర్ వాసి ఎంపిక

నవతెలంగాణ- కట్టంగూర్

ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 3తేదీ వరకు అస్సాం రాష్ట్రంలోని గుహవాటిలో నిర్వహించే (ఐఐఎస్ఎఫ్ 20 24) అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాలకు కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి సైదులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు మాట్లాడారు. భారత శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ, విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలకు దేశం నలుమూలలకు చెందిన మేధావులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు హాజరవుతారని చెప్పారు. విజ్ఞాన శాస్త్రం ఉపయోగాలు, అనుభవాలను పంచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అందరి కోసం విజ్ఞాన శాస్త్రం, ఆరోగ్యవంతమైన అభివృద్ధి, అర్థవంతమైన జీవితాన్ని గడపడం కోసం విజ్ఞాన శాస్త్రం యొక్క ఉపయోగాలను అందరికీ అందేలా చేసేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయని అన్నారు తనకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల,తోటి ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం సైదులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ- త్రిపురారం

విద్యార్థులు మత్తు పదార్థాలకు,మత్తు పానీయాలు దూరంగా వుండాలని మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ అన్నారు.అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుదవారం చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల, మత్తు పానీయాలు దూరంగా వుండాలని కోరుతూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి,ఉపాద్యాయులు సత్యనారాయణ, సైదయ్య, స్వామి, లక్ష్మి, మాలోత్ దశరథ్ నాయక్, జన్ని విజయలక్ష్మి, నరేందర్, శ్రీనివాస్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులు టీవీలు,ఫోన్లకు దూరంగా వుండాలి

వచ్చే మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని అప్పటి వరకు టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా వుండాలని మండల విద్యాధికారి రవి నాయక్ అన్నారు.విద్యారులు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని చదవాలని కోరారు.ఇంక కొద్ది సమయం ఉన్నందున కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారిస్తే విజయాన్ని చేరుకోవడం కష్టమేమీ కాదన్నారు.విద్యార్థులు సాధించే విజయంతో అటు తల్లిదండ్రులు ఇటు ఉపాద్యాయులు సంతోషపడతారన్నారు.

కేసీఆర్ కలుపు మొక్క లాంటివాడు

- ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం

నవతెలంగాణ-తుంగతుర్తి



తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ కలుపుమొక్క లాంటివాడని, అలాంటి మొక్కను రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎదగనీయబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో ఒక్క దళితునికి కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పిచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్,బైరు చిరంజీవి,నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు,మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, వంగాల దాసు, మిర్యాల జనార్ధన్, మిరియాల శ్రీను, చింతకుంట్ల హరీష్, మడిపెద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాపుల అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



వైన్ షాపులలో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ధనుంజయ గౌడ్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో విలేకరులకు వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 12వ తేదీన గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదిత్య వైన్ షాప్ గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి రూ.10 లక్షల నగదు ఎత్తుకెళ్లడంతో వైన్ షాప్ యజమాని నరసింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని జిల్లా సిసిఎస్ పోలీసులు, సిఐ ధనుంజయ గౌడ్ సాంకేతిక పరిజ్ఞానంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లా, కొప్పూరు మండలం, చెరువు కట్ట కాపు వీధికి చెందిని బిస్తూ రమేష్‌గా గుర్తించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్నట్లు అందిన సమాచారం మేరకు వెంటనే సీఐ ధనుంజయ గౌడ్, గుర్రంపోడు ఎస్సై మధు సిబ్బందితో కలిసి వెళ్లి రమేష్ నుఅదుపులోకి తీసుకొని అతని వద్దన్నటువంటి 1, 85,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. విచారించగా రాష్ట్రంలోని 20 కి పైగా వైన్ షాపులలో చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో నిందితుడు పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. చోరీ కేసును చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టుకున్న సీఐ ధనుంజయ గౌడ్, ఎస్సై మధును , సిబ్బందిని జిల్లా ఎస్పీ, సిసిఎస్ పోలీసులు, దేవరకొండ డీఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

కేసీఆర్‌పై సీఎం అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-మోత్కూర్

వరంగల్ లోజరిగిన సభలో కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జంగ శ్రీను అన్నారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ మొక్క కాదు మహా వృక్షంమని నీడనిచ్చి తొవ్వచూపిన తెలంగాణ మహాత్ముడు అన్నారు.నువ్వు నీ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలకు సమాధానం చెప్పలేక కేసీఆర్ మీద అవాక్కులు చవాక్కులు పేలుతున్నారని ఆరోపించారు.ఆ సాధించిన రాష్ట్రంలో నీకొచ్చిన పదవిలో కూడా ఆయన ఆనవాళ్లేనన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మర్రి అనిల్‌కుమార్, సింగిల్విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య,జిల్లా యువజన నాయకులు కూరెల్ల పరమేశ్,మోరిగాల శ్రీను, అన్నందాసు విద్యాసాగర్,పురుగుల రమేష్, బందెల శ్రీను,నల్ల పక్కిరు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన కత్తుల లక్ష్మమ్మ అనారోగ్యానికి గురై మంగళవారం రాత్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టి కోటి శేఖర్ బుధవారం లక్ష్మమ్మ భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి పదివేల ఆర్థిక సాయంని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని తమ వంతు పేద కుటుంబాలకు సాయం అందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి యాదయ్య, మాజీ సర్పంచి పందుల అంజయ్య, మాజీ వార్డ్ నెంబర్ గుండు రవీందర్, కొండూరి నరసింహ, గుండు చిన్న కృష్ణయ్య, జాజుల బిక్షపతి, రాపోలు బిక్షపతి, ఏర్పుల అంజయ్య, ఏర్పుల హనుమయ్య,కత్తుల యాదయ్య,గుల్లి శంకరయ్య,జాల బచ్చి ప్రసాద్, కర్నాటి వెంకటేష్, జె వి,పందుల శివశంకర్, పందుల యాదగిరి, ఏపూరి కిరణ్ తదితరులు ఉన్నారు.

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

గిరిజనుల జీవితాలను మెరుగుపరచడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే 'ధర్తి ఆబా జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' లక్ష్యమని జిల్లా ఎస్టీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పాత ఉమ్మడి చింతలపాలెం ,నెల్లికల్ గ్రామాలలో ధర్తి ఆబా జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పై గ్రామ సభ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమం సంకల్పం నుండి సత్వర ఆచరణ దిశగా సరైన వసతులు లేనటువంటి నివాస ప్రాంతాల్లోని గిరిజనులకు రహదారులు, నీళ్ళు, ఆరోగ్యం, టెలికం, విద్యుత్తు మరియు గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాల కల్పనే ఈ పథకం యొక్క ధ్యేయం అన్నారు.ఈ పథకపు అంచనా వ్యయం79,156 దేశ వ్యాప్తంగా గల 30 రాష్ట్రాలు ,కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 63,843 గ్రామాల్లో నివసిస్తున్నటువంటి మొత్తం 5.338 కోట్ల మందికి పైగా గల గిరిజనులకు కనీస వసతుల కల్పన ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.ఎంపీడీఓ మల్లీశ్వర్, ఎంపిఓ బిక్షంరాజు,ఎంఈఓ శ్రీనివాస్,ఆర్ డబ్లుఎస్ ప్రదీప్ రెడ్డి మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

సదర్ సమ్మేళనానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 22 న గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని కోరుతూ బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆహ్వానం ను హైదరాబాదులోని తమ నివాసంకు వెళ్లి అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , మాజీ సర్పంచులు బూడిద లింగయ్య యాదవ్ , తాటికొండ సైదులు, మండల గొల్ల కురుమ సభ్యులు సాగర్ల లింగస్వామి , తీర్పారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధనకు ఆహ్వానం

నవ తెలంగాణ-సూర్యాపేట

ఈనెల 24న ఆత్మకూరు యస్ మండలం పాత సూర్యాపేట స్టేజి వద్దగల శ్రీ సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో జరిగే కార్తీక వన సమారాధన మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుకు శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రం అందజేశారు. బుధవారం స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో ఆయనను వారు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, సహాయ కార్యదర్శి తాళ్లపల్లి రామయ్య, ప్రోగ్రాం కన్వీనర్ గోపారపు రాజు,భక్తుడు గుడిపాటి రమేష్,దేవాలయమేనేజర్ బచ్చుపురుషోత్తం పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ

నవ తెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో 300 మంది అయ్యప్ప స్వాములకు, మాల ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్థానిక విద్యానగర్లో గల శ్రీ రామలింగేశ్వర ఆలయంలో అమెరికాలో స్థిరపడిన మహబూబాద్ జిల్లా గున్నేపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి అనిల్ రెడ్డి, ఆశ్రిత, స్నేహిత్ రెడ్డి, ఉషారాణి, కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి మిత్రుని సహకారంతో ఇదే గుడిలో కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కక్కునూరు వేణు గోపాలరావు, వాసవి, లక్ష్మీ కౌశల్, లక్ష్మీ కీర్తన, వాసుదేవరావు, బోసు బాబు, పాల్గొన్నారు.

బస్వాపురం రైతాంగానికి కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా నీరందించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలో బస్వాపురం గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసు కున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ రిజ ర్వాయర్ ద్వారా తుర్కపల్లి మం డలం నుండి పెద్దతండ రుస్తాపురం చెరువుల నుండి వడపర్తి ఆగచెరువు



లోకి నీరు తీసుకొచ్చి చెరువులను నింపాలన్నారు. చెరువులను నింపడం వలన హనుమాపురం మధ్యలపల్లి చెరువు నిండడంతో వడపర్తి, మన్నెవారి పంపు, హనుమాపురం, బస్వాపురం హుస్నాబాద్ గ్రామాలకు గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశామన్నారు. బస్వాపురం గ్రామానికి రిజర్వాయర్ ఉన్నప్పటికే గాని ఆ రిజర్వాయర్ ద్వారా చుక్క నీరు కూడా గ్రౌండ్‌వాటర్ పెరిగే అవకాశం లేదన్నారు.తక్షణమే భువనగిరి మండలం వడపర్తి , హనుమపురం చెరువులను నింపి, రైతులను ఆదుకోవాలని కోరారు. సంబంధించిన అధికారులు పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాసాల వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మధ్యపురం బాల్ నరసింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, గ్రామనాయకులు నరాల చంద్రయ్య, ఉడతవిష్ణు, రాసాల దేవేందర్, ఉడుత వెంకటేష్ పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం పలకాలి

నవతెలంగాణ-అర్వపల్లి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్‌కు ఘన స్వాగతం పలకాలని మాజీ జెడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ అన్నారు.అర్వపల్లి చౌరస్తాలో స్వాగతం పలకన్నున్నట్లుగా ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

రిజర్వేషన్లను పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అధికారంలో ఉన్న ప్రభుత్వాలు దళితుల రిజర్వేషన్లను పెంచకుండా హామీలతోనే కాలం గడుపుతున్నాయని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అన్నారు. బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి డిసెంబర్ 1న జరిగే సింహ గర్జన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ విధానాల వల్ల 1267 ఎస్సీ కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు వేసి వర్గీకరణ చేసి న్యాయం చేయాలన్నారు. సింహ గర్జన సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఎర్రమళ్ళ రాములు సూర్యాపేట జిల్లా కన్వీనర్ వీర్జాల వేణు నాయకులు నాగయ్య కట్టా సైదులు రవి పోతుల జ్ఞానయ్య లచ్చిమల్ల నరసింహారావు జి రాములు దాసరి పున్నయ్య కోటమ్మ అరుణ్ రాంబాబు ప్రసాద్ పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయసమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 23 న నల్గొండ లో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పిలువు నిచ్చారు. బుధవారం మండల కేంద్రం లో నిర్వహించిన మండల స్థాయి మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్నటువంటి పోరాటానికి సంపూర్ణ మద్దతుగా సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇస్తూ, రాష్ట్రాలకు అవకాశం కల్పించిదని తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారంగా వర్గీకరణ ఫలాలు అందాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ వేగవంతం అవుతున్న తరుణంలో స్వార్థపరులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈనెల 23న నల్లగొండలోని ఎన్జీ కాలేజీ గ్రౌండ్లో వేలాది మందితో సభ నిర్వహిస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి మాదిగ వాడ నుండి ఇంటికి ఇద్దరు చొప్పున వేలాది మంది హాజరై విజయవంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త చింతల పార్టీ చిన్న శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ జాతీయ సమన్వయకర్త మాచర్ల సైదులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పులి మాల కృష్ణారావు, ఏంఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు నాగార్జున, కోఆర్డినేటర్ నకిరేకంటి సైదులు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు,మండల నాయకులు మల్లెపల్లి నరేందర్,చిలుముల దుర్గయ్య,ఎర్ర చంద్రయ్య కోక దేవదాసు,బుడిగపాక సత్యనారాయణ,తరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి ఇవ్వాలి

నవతెలంగాణ-రామన్నపేట

వికలాంగులకు రూ.6వేల పెన్షన్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ తక్షణమే పెంచి ఇవ్వాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనంఉపేందర్ డిమాండ్ చేశారు.మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై ఈనెల 20 నుండి వచ్చేనెల 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు.ఈనెల 25 న కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4వేలకు పెంచుతామని హామీ ఇచ్చినారని, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది



ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు రూ.25వేల ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణాకేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయూలని డిమాండ్ చేశారు.పెన్షన్ పెంపు కోసం క్యాంపియన్ జిల్లావ్యాప్తంగా ఈరోజు నుండి 24 వరకు గ్రామాల్లో ప్రచారం చేసి గ్రామ కార్యదర్శులకు వినతిపత్రాలు ఇవ్వనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్డీ రామన్నపేట మండలం నాయకులు మంగ శ్రీను, మండల నాయకులు తాటిపాముల జంగయ్య, గ్రామ నాయకులు పెండెంజాని, జినుక మహేష్, కే.భిక్షమయ్య, గజంప్రసాద్, తాటిపాము లంజమ్మ, జి.నర్సింహ, బి.రాకేష్‌రెడ్డి, బి.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు చదుతో పాటు క్రీడల్లో రాణించాలి

- ఏంఈఓ తరి రాము

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి పాఠశాలకు సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలని మండల విద్యాధికారి తరిరాము సూచించారు. బుధవారం మండల కేంద్రం లోని మినీ గురుకుల పాఠశాలను తనిఖీసి ప్రభుత్వం అందించిన ప్లేట్లు గ్లాసులు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయుల రికార్డులు, పరిసరాలు,హాస్టల్ వసతిగదులు,తరగతి గదులు, వంటగది,హాస్టల్‌లో ఉన్న ఆహార దినుసులు పరిశీలించారు. సరుకులు ఏవైనా బాగోకపోతే వెండర్స్‌కి తిరిగి పంపించాలని వార్డెన్‌కి తెలిపారు. సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు అందివ్వాల్సిన ఆహారం, విద్యా సామగ్రి, ఇతర సౌకర్యాల గురింగురించి అక్కడి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, పాఠశాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని మినీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఇంద్రశీలరాణికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ వెంకటయ్య,ఉపాధ్యాయులు జ్యోతి, విమల, బుజ్జి, క్రాఫ్ట్ టీచర్ రంగశ్రీ, కుమారి, మౌనిక సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి.

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 24 న నల్గొండ జిల్లా నార్కట్ పల్లి లో జరిగే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమావత్ కృష్ణ, గోలి కృష్ణ పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో మండల విద్యాధికారి తరి రాములు చేతుల మీదుగా జిల్లా ఆరవ మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈనెల 24 న నార్కట్ పల్లి లో నిర్వహించే మహాసభలు ఘనంగా జరుగుతాయని ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్యులా, నరసింహ, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల :టీఎస్‌యూటీఎఫ్ 6వ జిల్లా మహసభల పోస్టర్‌ను బుధశారం దామరచర్ల జెడ్పి ఉన్నత పాఠశాల తోపాటు మరి కొన్ని పాఠశాల లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ మండల అధ్యక్ష ,కార్యదర్శి లు బి శ్రీనివాసరావు, శ్యామ్ కుమార్ మాట్లాడుతూ 24 న జరిగే ఈ మహాసభ లకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సైదమ్మ ,ఉపాధ్యాయులు బి.వెంకట్ రెడ్డి , కే.శ్రీనివాస్ , పుష్పలత పాల్గొన్నారు.

గంధమళ్ల రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-రాజపేట

గంధమల్ల రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కౌన్సిల్ సమావేశం జంగ ఆంజయ్య ఆధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో సాగు తాగునీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నారు కానీ అవి ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు.బునాదిగాని కాలువకు నిధులు మంజూరు చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు.కానీ పనులు ప్రారంభించడంలో వెనుకంజలో ఉన్నారని మూసి ప్రక్షాళన విషయంలో కేంద్రం రాష్ట్రం నిధులు సరిపడా తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని నాలుగు సంవత్సరాల సమయం లో మూసి కాలువ ప్రక్షాళన సాధ్యం కాదని యుద్ధప్రాతిపదికన పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లూరి రాజయ్య మాట్లాడుతూ మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించడానికి గ్రామ శాఖలు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో బండి జంగమ్మ ,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రాజపేట మండల కార్యదర్శి చిగుర్ల లింగం, ఒగ్గు కరుణాకర్ రచ్చ నర్సింలు, ఎండి దస్తగిరి ,గంధ మల్ల రాజయ్య ,ముక్క శ్రీశైలం, మాచర్ల నర్సయ్య,రవి,దయ్యాల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిండి





డిండి (గుండ్లపల్లి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని మంగళవారం సాయంత్రం జరిగిన మండల మహాసభలలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గందమల్ల రామారావు, ప్రధాన కార్యదర్శిగా పవన్ నారోజు, ఉపాధ్యక్షులుగా కె.హరిలాల్, ఎం. సుజాత, కోశాధికారిగా వి.శ్రీనయ్య, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ గా ఎండి ఖాజా రహమతుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ, డీఎస్సీ 2024లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల జాయినింగ్ తేదీ పై క్లారిఫికేషన్ ఇచ్చి వారి మొదటి నెల వేతనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు తిరుపతయ్య, సుధాకర్, సీనియర్ నాయకులు బి.యాదయ్య, పూర్య నాయక్, ధనమ్మ, రాంబాబు, బుజ్జిరాణి, షాహీన్ , నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నెమ్మది సైదులు కుటుంబానికి ధర్మాపురం భవాని కమిటీ సభ్యులు 50 కేజీల బియ్యాన్ని బుధవారం అందచేశారు.ఈ సందర్భంగా భవాని కమిటీ సభ్యులను గ్రామంలోని పలువురు అభినం దించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి తాడూరి లింగయ్య, చేవగాని అంజయ్య, సతీష్, శ్రీనయ్య పరుశురాములు, సాయి, జా, లింగయ్య, సైదులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది

నవతెలంగాణ-హుజూర్‌నగర్

త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో 100 సంవత్సరాల వేడుక కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. దేశ స్వాతంత్రం లోనూ సంస్థానాల విలీనంలోనూ కార్మిక కర్షక తాడిత పీడిత జనాల కోసం పోరాటం చేసే చరిత్ర కమ్యూనిస్టు లేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవారం మల్లీశ్వరి జడ శ్రీనివాస్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ గిన్ రెడ్డి వెంకట్ రెడ్డి నరసయ్య పాల్గొన్నారు



29 నుంచి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేటలో ఈనెల 29, 30 డిసెంబర్ 1 తేదీల్లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని చీదేళ్ళ, తంగేళ్ళగూడెం గ్రామాల్లో బుధవారం జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. 29న సూర్యాపేటలో భారీ ర్యాలీతో గాంధీ పార్కులో భారీ బహిరంగ సభ జరగనుందని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, కొండమిది రాములు, సీనియర్ నాయకులు గుర్రం గోపాల్ రెడ్డి, చందా లింగయ్య, జంగిలి చంద్రయ్య, చంద రామారావు, కొండమీది వెంకన్న, గుణగంటిపోతురాజు,దేశగాని కాశయ్య, దేశగాని గోపయ్య, దేశగానిపిచ్చయ్య, అబ్బగాని లక్ష్మయ్య, గుణగంటిసత్యమ్మ, దేశగాని సోవమ్మ,తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట చెరువులోనికి నీళ్లు మళ్లింపు

నవతెలంగాణ-రాజపేట

గోదావరి జలాల కాల్వల నుండి బుధవారం రాజపేట మండలం గండి చెరువులోకి నీటిని మళ్ళించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితోనే ఇబ్రహీంపురం వద్ద కాల్వ నుండి బేగంపేట చెరువులోనికి నీళ్లు వస్తున్నాయని ఈ సందర్భంగా రైతులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాసుల భాను బైరపాండురంగం, సీనియర్ నాయకులు పెంటగోపాల్, కిరణ్, పులి సత్తయ్య, రైతులు నీళ రమేష్, గుర్రం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ- చిట్యాల

పేద ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) మండల నాయకులు బుధవారం చిట్యాల డిప్యూటి తహసీల్దార్ విజయకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ మేడి రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదలకు ఉచిత వైద్య, విద్యతో పాటు ఎకరం భూమి, నాలుగు గదుల ఇల్లు, ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కో కన్వీనర్ మంకాల రాకేష్, జిల్లా నాయకులు వడ్డెపల్లి నరేష్, మండల కమిటీ సభ్యుడు ప్రేమ్ కుమార్, వెలిమినేడు గ్రామ అధ్యక్షుడు చింతకింది మహేష్, నాయకులు నందిపాటి శివకుమార్, మేడి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రతిజ్ఞ

నవతెలంగాణ-రాజపేట

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజపేట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రార్ధన సమయంలో విద్యార్థులు ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో సుమారు మూడు నిమిషాలు ఈ ప్రతిజ్ఞ విద్యార్థులచే సామూహికంగా చేపట్టారు. ప్రత్యేక సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు.పాముకుంట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మాలతి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

గత ఆగస్టు నెలలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు సహృదయంతో ఎస్సీ ఏబిసిడిని వర్గీకరించి మాదిగలకు సంపూర్ణ న్యాయాన్ని అందించాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను , నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె , ముకుందపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ , సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు దోరెపల్లి వెంకన్న, మచ్చ గోపాల్ పాల్గొన్నారు.

కోట్యానాయక్ ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఛలో లగచర్ల కార్యక్రమానికి వెళ్తుండగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోట్యానాయక్‌ను మంగళవారం రూరల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలను ఆరెస్టులతో ఆపలేరని, లగచర్ల బంజారా గిరిజన రైతు జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. వెంటనే బాధితులకు న్యాయం చేయాలని లేనట్లయితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు రవీందర్‌నాయక్, రాజునాయక్, వెంకటేష్‌నాయక్, రామారావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

డా. పద్మజా సంతాన సాఫల్య కేంద్రం సౌజన్యంతో సిమెంట్‌బెంచీలు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, రోటరీ క్లబ్ ఆఫ్ యాదగిరిగుట్ట ఆధ్వర్యంలో డా. పద్మజా సంతానసాఫల్య కేంద్రం, హబ్సిగూడ హైదరాబాద్ సౌజన్యంతో భువనగిరి జిల్లా కేంద్రం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలేజ్, భువనగిరిలో విద్యార్థుల సౌకర్యార్థం (05) సిమెంట్ బెంచీలను వేయించారు.ఈ కార్యక్రమంలో డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మెన్,న్యూ క్లబ్స్ జోన్ 3, ఎండి అనిఫ్ మెమన్ సెంట్రల్ అధ్యక్షులు, గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు, గుమ్మల మల్లేశం, కోశాధికారి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, కాలేజ్ వైస్‌ప్రిన్సిపాల్ డా.జి.రమేష్ అధ్యాపకులు వరుసగా డా. బి.జగన్నాథ్, పి.బాల్‌రెడ్డి,కె.కృష్ణయ్య, ఎస్‌వీఎన్. శివప్రసాద్, ఎం.మహేష్ పాల్గొన్నారు.





నవతెలంగాణ



రావుల ఎల్లయ్య మృతి బాధాకరం

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

రావుల ఎల్లయ్య మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని వర్ధమాని గూడెంలో ఎల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రమావత్ తులసి రామ్ నాయక్, పిల్లి పరమేష్, శంకర్ నాయక్, విటల్లి రాంబాబు, వెంకన్న, అమర్ సింగ్ ఉన్నారు.

నేడు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు మండలస్థాయి చెకుముకి సైన్స్‌సంబరాలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, రాఫెల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు..గ్రామీణ పేద విద్యార్థులకు సులభ శైలిలో మౌలిక ఆధునిక విజ్ఞాన శాస్త్ర అంశాల్ని పరిచయం చేసేందుకు జన విజ్ఞాన వేదిక బాలల సైన్సు మాసపత్రిక విద్యార్థి చెకుముకిని నడుపుతోందని పేర్కొన్నారు.ఈ పత్రిక నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం లక్షలాదిమంది విద్యార్థులకు చెకుముకి సైన్సు సంబరాలు పేరుతో ప్రతిభాపాటవ పరీక్షల్ని జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సంబరాలను నాలుగు దశల్లో పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి ఆ తదుపరి రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి పరిశీలనా శక్తిని పెంచడానికి శాస్త్రీయ దృక్పథం అలవర్చడానికి సృజనాత్మకతను పెంపొందించేందుకు వారిలో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులను ఈ సబ్బురాల ద్వారా భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు .

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని బట్లపల్లి వెంకటేశ్వర కల్యాణ మండపంలో బుధవారం జరిగిన నాంపల్లి మండల మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ముదిరాజ్- పద్మ దంపతుల ఏకైక కుమార్తె సౌమ్య-భరత్ కుమార్ వివాహానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్,మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,ఐతపాక జంగయ్య, పాక్స్ డైరెక్టర్ బాయికాడి కొండల్,మాజీ ఎంపీటీసీ వెంకంపేట బాలయ్య, పగడాల లింగయ్య,ఎర్పుల శ్రీశైలం,మండల నాయకులు,ఆకారపు శ్రీను,సిలువేరు యాదయ్య,మతంగి నవీన్,మేతరి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎన్ఎస్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ- శాలిగౌరారం

మండల పరిధిలో ని మాధవరం కలాన్ లో జాతీయ రహదారి 365 పక్కన ఉన్న ఎల్ ఎన్ ఎస్ పెట్రోల్ బంక్‌ను బుధవారం మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,మాధవరం కలాన్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరి పరశురాం,మాజీ ఎంపిటిసి నోముల జనార్దన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు షేక్ ఇంతియాజ్,బెల్లి వీరభద్రం,గుండె కిషోర్,ఇందనూరి శ్రీను,మాచర్ల శ్రీనివాస్,బాసానియాదగిరి,పురోహితులు పులి శర్మ,ఎల్ ఎన్ ఎస్ పెట్రోల్ బంక్ నిర్వాహకులు బెల్లి ప్రవీణ్ కుటుంబ సభ్యులు, నాయకులుపాల్గొన్నారు.

21న చెకుముకి సైన్స్ సంబరాలు

నవతెలంగాణ- నకిరేకల్

ఈనెల 21న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ మండలంలోని 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. మండల స్థాయి పరీక్షలు స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ముగిసిన తర్వాత అందరి సమక్షంలో టాపర్స్ ను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

అక్రమ అరెస్టులను ఖండించిన గిరిజన సంఘం

నవతెలంగాణ-దామరచర్ల

లగచర్ల ఫార్మా గిరిజన బాధితులను పరామర్శించడానికి వెళ్లిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. ధర్మానాయక్, శ్రీరాములు నాయక్ ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట రాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు శోభనాయక్ లతోపాటు పలువురు జిల్లా ప్రజా సంఘాల నాయకులు అరెస్టు చేయడాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎల్.ఎర్రా నాయక్ ఖండించారు. దామరచర్ల లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లగచర్ల గిరిజన బాధిత గ్రామాలలో మధ్యరాత్రి వెళ్లి ఇండ్లలోకి ప్రవేశించి తండాలను చుట్టుముట్టి మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు లాఠీలతో ఇష్టం వచ్చినట్టు కొట్టడం దారుణమన్నారు. మహిళలు పోలీసులు కొట్టిన దెబ్బలు చూపిస్తుంటే ఈ ప్రభుత్వానికి కనికరం కూడా కలగడం లేదని చెప్పారు. గత ప్రభుత్వం లాగే ఇబ్బందులకు గురి చేస్తే గిరిజనులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టనున్నట్లు వివరించారు.

అభ్యసన తో విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

నవతెలంగాణ -శాలిగౌరారం

క్రమ బద్ధంగా అభ్యసన చేయించి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని శాలిగౌరారం మండల విద్యాధికారి మండుల సైదులు కోరారు.మండలం లోని మనిమద్దె ప్రాథమిక,జడ్పీ స్కూళ్ళ ను ఎంఈఓ మండుల సైదులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను,అకడమిక్ వివరాలను,తరగతి గదులను, విద్యార్థుల అభ్యసన ప్రక్రియను, ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు.తరగతి గది లో విద్యార్థుల తో చదవించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రాపవుట్ కాకుండా చూడాలని వారి మానసిక పరిపక్వతకు అనుగుణంగా ఆసక్తి గా బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరై పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం

సర్వేలో సేకరించిన డేటాను గోప్యంగా ఉంచాలి

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల సమగ్ర ఇంటింటి సర్వేలో సేకరించిన డేటాను అత్యంత గోప్యంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఆదేశించారు. సర్వే తో పాటు, సర్వే వివరాల డేటా నమోదు అత్యంత ముఖ్యమని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదుకై నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను పూర్తి గోప్యంగా ఉంచాలని, ఒకవేళ ఎవరైనా వివరాలు బయటకు వెల్లడి చేసినా, దుర్వినియోగం చేసినా సీఆర్ పి సి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా డేటా ఎంట్రీ సైతం పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.డేటాను ఇతరులతో పంచుకోకూడదని, డేటాలోని వివరాలు పూర్తి స్థాయిలో భద్రంగా నిక్షిప్తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు, ఈడీఎం దుర్గాప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

22 న ఎన్ జి కళాశాల మైదానంలో ప్రజా పాలన విజయోత్సవాల జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 23 న నిర్వహించవలసిన ప్రజా పాలన విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలను ఒకరోజు ముందుగానే అంటే 22 నవే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకుగాను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల విషయమై బుధవారం ఆమె తన ఛాంబర్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా నిర్దేశించిన ప్రకారం ఈ నెల 23 న రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆలేఖ్య పుంజల బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించవలసి ఉండగా , వివిధ కారణాలవల్ల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే (ఈనెల 22) నిర్వహిస్తున్నట్లు చెప్పారు.22వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే ఎన్జీ కళాశాల మైదానంలో స్టేజి, డయాస్,బ్యారికేడింగ్, సీటింగ్, శానిటేషన్, తాగునీరు, లైటింగ్ ఇతర అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు కానున్నట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని చెప్పారు ఈ సమావేశంలో. అదనపు నపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీట్రామా కేసుల్లో ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్

- **10 గంటల పాటు శస్త్ర చికిత్స చేసిన బృందం**


నవతెలంగాణ - మిర్యాలగూడ



అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు యశోద హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయనిహైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ జనరల్ మేనేజర్ చిదర శ్రీనివాస్ తెలిపారు. పోలీట్రామా కేసుల్లో రోడ్ ప్రమాద బాధితుడి ప్రాణాలను యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్య బృందం కాపాడింది. 10 గంటలకు క్లిష్టతరమైన శస్త్ర చికిత్స చేసి 17 సంవత్సరాల బాణావత్ నితిన్ అనే యువకుడి ప్రాణాలను కాపాడి ఆ యువకుడికి మరో జన్మ కల్పించారు. చిదర శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆధునిక కాలంలో వైద్యరంగంలో వచ్చిన అత్యాధునికమైన కీలకమైన మార్పులు పోలీట్రామా స్థితిలో రోగి ప్రాణాలను కాపాడేందుకు సాయపడతాయని సకాలంలో రోగి స్థితిగతుల్ని అంచన వేసి యుద్ధ ప్రాతిపాదికన శాస్త్ర చికిత్సలు చేసి అత్యాధునిక వైద్య సేవలను అందించగలిగితే పోలీట్రామా కేసులలో రోగి ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పోలీట్రామా స్థితిలో ఉన్న బాణావత్ నితిన్ అనే 17 సంవత్సర యువకుడి ప్రాణాలను మలక్ పేటలోని యశోద హాస్పిటల్ వైద్య బృందం 10 గంటల పాటు అత్యంత క్లిష్టతరమైన శస్త్ర చికిత్స చేసి కాపాడిందన్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ సాయిజ్ కృష్ణన్, నిపుణులైన ఇతర యశోద వైద్య బృందం సహకారంతో ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ ప్రపుల్, డాక్టర్ పుష్పక్ లతో కలిసి శస్త్ర చికిత్స చేశారని తెలిపారు. రోగి తలలోని ఫ్రాక్చర్స్ ని సరిచేసి మెదడుపై అదనపు భారం పడకుండా అడ్డుకున్నారని, బోన్స్ ఫ్రాక్చర్‌ను ముంజేతుల్లో ఫ్రాక్చర్స్‌ని సరి చేశారని తెలిపారు . ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ చంద్రమౌళి ముఖంలో ఫ్యాక్చర్ అయిన ఎముకలని సరిచేసి అతని ముఖ భాగాల పనితీరును ఆహారాన్ని సరిదిద్దారని తెలిపారు. శాస్త్ర చికిత్స తదుపరి నితిన్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో తరలించారని వెంటిలేటర్‌ను రక్తపోటును అదుపులో ఉంచే అత్యాధునిక వైద్య పరికరాలను అమర్చారని రోగి వీలైనంత త్వరగా కోలుకోవడంలో ఆరోగ్యం పుంజు తీసుకోవడంలో వైద్య బృందం వైద్య సేవలు అమోఘమని అన్నారు. ఈ సందర్భంగా తమ కుమారుడు నితిన్ ప్రాణాలను కాపాడిన యశోద హాస్పిటల్ వైద్య బృందానికి తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు ప్రతి ఒక్కరు సీటు బెల్టు విధిగా పెట్టుకుని ప్రయాణం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్ సాయిజ్ కృష్ణన్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రపుల్, పిఆర్ఓ. ఏ.వాసు కిరణ్ రెడ్డి, మిర్యాలగూడకు చెందిన ప్రముఖ డాక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఐలు జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ- చిట్యాల



పట్టణ కేంద్రంలోని వీజీఎస్ గార్డెన్లో బుధవారం న్యాయవాది గుంటోజు కనకాచారి పిల్లల కు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఐలు అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ న్యాయమూర్తి గోవర్ధనా చారి, సీనియర్ న్యాయవాది కంపాటి యాదగిరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ ,కూనూరి శ్రీనివాస్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎండి ఖజా బిజెపి జిల్లా నాయకులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



సన్న ధాన్యానికి తక్షణమే చెల్లింపులు చేయాలి

- **అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైస్ మిల్లర్లు రైతుల నుండి కొనుగోలు చేసిన సన్న ధాన్యానికి తక్షణమే చెల్లింపులు చేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం అయిన తన చాంబర్లో 2023- 24 ఖరీఫ్, రబి సిఎంఆర్ చెల్లింపు, ఈ వానకాలం ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.2023 -24 ఖరీఫ్ సీఎంఆర్ కు సంబంధించి మిల్లర్ల నుండి 2, లక్షల 17000 మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉండగా, 99% ధాన్యం చెల్లింపు పూర్తయిందని, కేవలం 1629 మెట్రిక్ టన్నులు రావలసి ఉందని, ఈ నెలాఖరులోపు తక్కిన సి ఎం ఆర్ ను పూర్తి చేయాలన్నారు. అలాగే రబీకి సంబంధించి రెండు లక్షల ఇరవై ఒక్క వేల సీఎంఆర్ చెల్లింపుకు గాను లక్ష 73 వేల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ను చెల్లించి 79% సీఎంఆర్ పూర్తి చేశారని, ఇంకా 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సిఎంఆర్ చెల్లించాల్సి ఉందని , ఇందుకుగాను డిప్యూటీ తహసిల్దారులు ప్రతిరోజు మిల్లులను సందర్శించి మిల్లర్లు త్వరగా సీఎంఆర్ చెల్లించే విధంగా చూడాలన్నారు. అదే విధంగా మిల్లర్లు వారి మిల్లుల సామర్థ్యాన్ని బట్టి సీఎంఆర్ డెలివరీ చేయాలని చెప్పారు. మిల్లర్లు ప్రైవేట్ ధాన్యం కొన్నట్లయితే రైతుల వివరాలను ఫారం -బీ రిజిస్టర్లో నమోదు చేయాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొన్నట్లయితే రిజిస్టర్ ఏ2 లో నమోదు చేయాలని అన్నారు. మిల్లర్లు సన్నధాన్యాన్ని కొన్న వెంటనే రైతులకు చెల్లింపులు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో జాప్యం చేయవద్దని ఆయన అన్నారు..ఈ వానకాలానికి సంబంధించిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని, సన్న దొడ్డు ధాన్యాలకు వేరువేరుగా నిలువ చేయాల్సిందిగా ఆదేశించారు.. ఈ సమావేశంలో డి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరా ల మేనేజర్ హరీష్, నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు నారాయణ, మిర్యాలగూడ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.